

## నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

9వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 03, ఫిబ్రవరి 2025 16 పేజీలు



# భళా త్రిషా

## అండర్ 19 ఐసీసీ వరల్డ్ కప్ మహిళా క్రికెట్ టోర్నమెంట్‌లో సత్తా చాటిన భద్రాద్రి క్రీడాకారిణి

**అంబరాన్ని అంటిన భద్రాద్రి వాసుల ఆనందోత్సాహాలు**

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన భద్రాచలం ఎమ్మెల్యే**

**త్రిషను తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుంది**

**భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం**

భద్రాచలం, ప్రభాతవార్త

అండర్ 19 ఐసీసీ వరల్డ్ కప్ మహిళా క్రికెట్ టోర్నమెంట్ భారత జట్టు కైవసం చేసుకోవడంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా లోని భద్రాచలంకు చెందిన గొంగిడి త్రిష కీలక పాత్ర పోషించి తన సత్తాను ప్రపంచానికి చాటి చెప్పింది. దీంతో భద్రాద్రి వాసులు హర్షాతిరేకాలు అంబురాన్నంటాయి. భళా త్రిష అంటూ కితాబునిచ్చారు. భద్రాచలం అమ్మాయి గొంగడి త్రిషకు అభినందనలు తెలుపుతూ నెహ్రూ కప్ నిర్వాహకుల ఆధ్వర్యంలో

2వ పేజీలో...

# చిచ్చు రేపిన.. డీ ట్యాక్స్

**సత్తుపల్లిలో రాజకీయ రణరంగం**

**అప్రమత్తమైన పోలీసులు**

**శాంతి భద్రతల నివారణకు అరెస్టులు**

సత్తుపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మున్సిపల్ పాలకవర్గం ముగిసిన సందర్భంగా స్థానిక మాధురి ఫంక్షన్ హాల్లో శుక్రవారం పాలకవర్గ సభ్యులను సన్మానిం చటానికి వచ్చిన కార్యక్రమంలో చేసిన డీ ట్యాక్స్ వసూలు ఆరోపణ సత్తుపల్లిలో రాజకీయం చిచ్చు



9లో..

# గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలి : ఐటీడీఏ పీఓ రాహుల్



8వ పేజీలో...


# అందినకాడికి దోచుకో..

- కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి అక్రమాలు
- సంతకానికో రేటు చొప్పున వసూలు
- అనధికారికంగా పది మంది ఏజెంట్లతో నిర్వహణ
- డబ్బులిస్తే చాలు తేదీలు, సంవత్సరాలు కూడా మార్పులు
- డెత్ సర్టిఫికెట్లు కూడా ఫోర్జరీలతో మరింత ఫ్రాడ్
- అధికారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**ఇదే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం తీరు**

కొత్తగూడెం, ప్రభాతవార్త:

"పదవిలో ఉన్న కాలమే మనం సంపాదించుకోవాలి... ఉద్యోగ విరమణ చేసిన తర్వాత ఆ డబ్బులతో ఎంజాయ్ చేసుకోవాలి... విధులు నిర్వహిస్తే సర్కార్ ఇచ్చే డబ్బుల కంటే రోజుకు తనకు లక్షల్లో వస్తోంది... అధికారికంగా పొందే వేతనం కంటే



2వ పేజీలో...



# భళా త్రిష

### (మొదటి పేజీ తరువాయి..)

ఆదివారం సాయంత్రం భద్రాచలం పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదాన సమీప ప్రాంగణంలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కేక్ కట్ చేసి త్రిషకు శుభాకాంక్షలు తెలిపారు. నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి అధ్యక్షతన, క్రికెట్ ప్రేమికులు ముర్ల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అభినందన సమావేశంలో... ఎమ్మెల్యే మాట్లాడుతూ త్రిష చూపిన ప్రతిభను ఎంతగానో కొనియాడారు. త్రిషను తీర్చిదిద్దిన తండ్రి జిమ్ రామ్ రెడ్డిని, ఆయన సతీమణిని, కుటుంబ సభ్యులను కోచ్ లను అభినందించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా త్రిషను ప్రోత్సహిస్తామని, ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడతానని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో క్రికెట్ ప్రేమికులు ముర్ల రమేష్, పట్టణ ప్రముఖులు కంభంపాటి సురేష్ కుమార్, చల్లగుల్ల నాగేశ్వరరావు, గోల్ల భూపతిరావు, గాదే మాధవరెడ్డి, సాని కొమ్ము శంకర్ రెడ్డి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, తోటమల్ల సురేష్ బాబు, భీమవరపు వెంకట్ రెడ్డి,పూనెం కృష్ణ, రంగారెడ్డి, మారెడ్డి శివాజీ, మహిళా నాయకురాలు సరిత, పద్మప్రియ, నెహ్రూ కప్ ఉపాధ్యక్షులు గుమ్మలూరి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కమిటీ సభ్యులు పూనెం ప్రదీప్ కుమార్,బాల మురళి,గుమ్మడపు దుర్గాప్రసాద్, క్రికెట్ కోచ్ సుబ్రహ్మణ్యం, అశోక్, గుంటూ రాజేష్, సొంది రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చిచ్చు రేపిన " డీ " ట్యాక్స్

### (మొదటి పేజీ తరువాయి..)

రాజుకుంది. దీనికి ప్రతిగా కాంగ్రెస్ పార్టీ వారు ఆదివారం విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పై ఎవరు దొంగలో పట్టణంలోని బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తేల్చుకుందాం రండి అని ప్రతి సవాల్ విసరటంతో డీ ట్యాక్స్ వివాదం పెద్ద దుమారం లేపినట్లైయింది. సత్తుపల్లిలో ఏ పని కావాలన్నా ముందు డీ ట్యాక్స్ ( దయా ట్యాక్స్ ) చెల్లిస్తేనే పనులు అవుతున్నాయని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆరోపించటాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక తమ ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు నీతిమంతమైన ప్రజా రంజక పాలన అందిస్తుంటే అధికారం లేకపోయేసరికి మతిభ్రమించి మాట్లాడుతున్నారని ప్రతి విమర్శ చేశారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చుట్టూ ఉన్న క్వాటరీ క్రికెట్ బెట్టింగ్లు, పేకాట, కోడిపందాలు, లాంటివి



విచ్చలవిడిగా చేసి కోట్ల రూపాయలు సంపాదించారని వీరు ఆగడాలని ప్రజలు భరించలేక సాధారణ ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పారని అధికారం లేకపోయేసరికి ప్రజల కోసం పనిచేసే ఎమ్మెల్యే దంపతులపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. అప్రమత్తమై అరెస్టులు చేసిన పోలీసులు : ఎమ్మెల్సీ ఎన్నికల కోడు అమల్లో ఉండగా ఇరు పార్టీల వారు నువ్వు దొంగ అంటే నువ్వు దొంగ అంటూ ఒకరిపై ఒకరు సవాలు ఇసురుకుంటుంటే శాంతి భద్రతలకు భంగం కలిగే ప్రమాదం ఉందని ముందు జాగ్రత్తగా పోలీసులు అప్రమత్తమై ఆదివారం ఉదయం కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీలకు చెందిన ముఖ్యలను అరెస్టు చేశారు. తొలిత బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి వీరపనేని బాబి ఎస్కే రఫీ మల్లూరు అంకంరాజు అద్దంకి అనీలు పాలా వెంకట్ రెడ్డి అద్దంకి అనిలు రఘు కాల్నేని వెంకటేశ్వరావు తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్కు తీసుకువచ్చారు. కాంగ్రెస్ తీరుపై అక్రమ అరెస్టులపై బిఆర్ఎస్ నేతలు స్టేషన్లో నినాదాలు చేయటంతో వారిని ఇక్కడి నుంచి ఎంసూర్ పోలీస్ స్టేషన్కు తరలించారు. అనంతరం అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మండల పట్టణ పార్టీ అధ్యక్షులు శివ వేణు గాదే చెన్నారావు చలసాని సాంబశివరావు బండి గురునాథరెడ్డి తోట సుజల రాణి గణేష్ చల్లగుండ్ల నరసింహారావు దూదిపాల రాంబాబు కంటే నాగలక్ష్మి కమల్ పాషా తదితరులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తీసుకువచ్చారు. ఎమ్మెల్యే దంపతులపై ఆరోపణలు చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను అరెస్ట్ చేయాలని బిఆర్ఎస్ డౌన్ డౌన్ సీఎం రేవంత్ రెడ్డి జిందాబాద్ దయానంద్ జిందాబాద్ అంటూ కాంగ్రెస్ నాయకులు స్టేషన్లో నినాదాలు చేశారు. నిరూపించండి రాజీనామా చేస్తాం డాక్టర్ మట్ట : ఎస్ ట్యాక్స్, ఎం ట్యాక్స్ ,హెచ్ ట్యాక్స్, మూడు ట్యాక్స్ లు వసూలు చేసింది వారు తిరిగి మాపై డీ ట్యాక్స్ వసూలు చేశారంటూ బురద చల్లుతున్నారని దీన్ని నిరూపిస్తే ఇప్పటికైనా మా పదవులు కి రాజీనామా చేయడానికి సిద్ధమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు సవాల్ విసిరారు. తమ పార్టీ వారిని అరెస్ట్ చేసి పోలీస్ పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారని సమాచారం తెలియడంతో ఆదివారం ఉదయం పోలీస్ స్టేషన్ కు వెళ్లి వారిని పరామర్శించి పై విధంగా అన్నారు. ప్రశాంతమైన ఈ ఏరియాలో అల్లర్లకు తావు లేదని ఎవర్ని అరెస్టులు చేయాల్సిన అవసరం లేదని సీఐటీ కిరణతో డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు.

# అందినకాడికి దోచుకో...

### (మొదటి పేజీ తరువాయి..)

అనధికారికంగా వచ్చే డబ్బులే ఎక్కువ.. అందుకే మనోడు అప్పనంగా వచ్చే సొమ్ముపై మరింత ఆశ పెంచుకున్నాడు. అందుకే ప్రభుత్వం నుంచి జీవోలు వచ్చినా కానీ జాన్తా నై... అంటూ వాటిని తుంగలో తొక్కి మరీ తనకు నచ్చిన పంథాలో పయనిస్తున్నాడు. తనకు ఎవరు ఎక్కువ డబ్బులిస్తే వారి పనులే త్వరగా చేస్తున్నాడు. వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని క్లియరెన్సులు చేసేస్తున్నాడు. తన చేతిలో పవర్ ఉంది... వారి దగ్గర డబ్బులున్నాయి... నేనడిగినంత నాకిచ్చేస్తే.. మీరు కోరుకున్నట్లు చేసి చూపిస్తా అంటూ మనోడు దోపిడీ అదికారి అవతారమెత్తాడు. బతికున్న వారిని చనిపోయినట్లు చూపిస్తు ఎన్ని రకాలుగా తనకు ఉపయోగపడుతుందో అన్ని రకాలుగా తనకు అనుకూలంగా రాతలు రాసుకొని అప్పనంగా దోచుకుంటున్నాడు. ఏ పనికైనా డబ్బులు లేనిదే సంతకం కూడా పెట్టలేనంతగా మన సార్ మారిపోయాడు. ఇదంతా ఎక్కడా అని ఆలోచిస్తున్నారా... అదేనండి మన కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రోజూ జరిగే తంతు ఇదే.. ఎందుకంటే మన సార్ విధుల్లో చేరినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్కరోజు కూడా ఖాళీగా ఉండకుండా తనకు ఏయే మార్గాల ద్వారా అప్పనంగా డబ్బులొస్తాయో ఆ విషయాలను అన్వేషిస్తూ రోజుకు లక్షల్లో తన జేబుల్లో వేసుకొని వెళ్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అసలు ఉచితంగా చేయాల్సిన రిజిస్ట్రేషన్లను సైతం ఏదో ఒక కొర్రీలు చూపిస్తూ ఆలస్యం చేస్తున్నాడు. ఇక చేసేదేమీ లేక ప్రజలు కూడా డబ్బులు ఇచ్చుకొని తమ పనులు చేయించుకుంటున్నారు.

పాల్వంచలో ఒక్కోక్క పార్టేషన్ డీడ్‌కు రూ.20 నుంచి రూ.30 వేలు తీసుకున్నారు. రిజిస్ట్రేషన్ కాకుండా ఇంటిపన్ను మీద ఎసెస్‌మెంట్ కోసం రూ.10 నుంచి రూ.20 వేలు తీసుకుంటున్నారు. ఇది మనోడి రేంజ్. అయితే అతనికి అత్యంత అనుకూలంగా ఉండే ఓ మధ్యవర్తి ఏజెంట్‌గా మారి డెత్ సర్టిఫికెట్లు, లీగల్ ఎయిడ్ సర్టిఫికెట్లు కూడా దొంగ సర్టిఫికెట్లు చేసి ఫ్రాడింగ్ చేస్తున్నారు. ఎసెస్‌మెంట్ నంబర్లు 2025లో ఇంటి పన్నులు తయారు చేయిస్తే... ఇప్పుడు వచ్చిన సబ్ రిజిస్ట్రార్ మాత్రం ఏమీ తెలియనట్లే వ్యవహరిస్తున్నాడు. అయితే వారి వద్ద ఆన్‌లైన్‌లో ఓ ఆప్షన్ ఉంటుందని, మనం ఈ ఏడాది రిజిస్ట్రేషన్ చేయించుకున్నా నాలుగేళ్ల క్రితం చేయించుకున్నట్లు కూడా సంవత్సరం మార్చుకోవచ్చని తెలుసుకున్న మనోడు ఇక ఆగడం లేదు. రూల్ ప్రకారం 2020 ఆగస్టు 20వ తేదీన మనకు జీవో వచ్చింది. 2 వేల గజాలు ఉంటే అందులో ప్లాట్లు విడగొట్టే అవకాశం ఉండదని జీవోలో ఉంటే అందుకు సబ్ రిజిస్ట్రార్ ప్లాట్లు చేసుకోవచ్చని చెప్పి మొత్తం రూ.5 లక్షలు తీసుకున్నాడని బాధితులు చెప్తున్నారు. ఆ వ్యవహారంలో కింది సిబ్బందిని వినియోగించుకొని వారికి అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఏజెన్సీ లో పార్టేషన్‌లో మాత్రం మరీ ఘోరంగా చేస్తున్నారు. ఏజెన్సీలో తండ్రి చనిపోతే భార్యా, పిల్లలు పంచుకోవడానికి అవకాశం ఉంది. కానీ వాస్తవంగా సదరు అదికారి మాత్రం పదిమంది మధ్యవర్తులను పెట్టుకొని ఇలాంటివి ఏమైనా ఉంటే మాత్రం లక్షల్లో దండుకొని ఏజెన్సీ లో పార్టేషన్ కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది. అందిన కాడికి దోచుకుంటున్నాడు. కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చాలా దారుణమైన సంఘటనలు కూడా లేకపోలేదు. తాజాగా ఒక్కరోజే రూ.7 లక్షలు తన జేబులో వేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఎవరికి అనుకూలంగా ఉంటే ఆ విధంగా మాట్లాడి అందరి వద్ద నుంచి డబ్బులు దొబ్బుతున్నాడు. చిన్న చిన్న ప్లాట్లకు కూడా రిజిస్ట్రేషన్ చేయాలంటే బెదిరించి మరీ డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సర్వే నంబర్ 8147/61/1/ఏ, 3834/2018, ప్లాట్ నంబర్లు 15,16,17,18,19 ప్లాట్లకు రిజిస్ట్రేషన్ కోసం ఒక్క ప్లాట్ రిజిస్ట్రేషన్ కోసం రూ.1.18 లక్షల చొప్పున బేరం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది.

**– కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి అక్రమాలు...**

కొత్తగూడెం – పాల్వంచ కేంద్రాల్లో భారీ దందా జరుగుతోంది. ఈరెండు పట్టణాల పరిధిలో 1/70 అమలులో ఉన్న ప్రాంతాల్లోని నివేశన స్థలాలకు పెద్దఎత్తున యాజమాన్యహక్కులు మార్చి పారేసినట్లు తెలుస్తున్నది. నిజానికి అలా చేయకూడదు. ఎపి షెడ్యూల్డ్ ఏరియా ల్యాండ్ ట్రాన్స్‌వర్ రెగ్యులేషన్ ఎక్ట్ 1954(1/70 సవరణ) ప్రకారం షెడ్యూల్డ్ ఏరియాగా నోటిఫై చేయబడిన చోట్ల గిరిజనేతరుల మధ్యన ఎట్టిపరిస్థితుల్లోనూ ఆస్థి హక్కుబదిలీని, రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ద్వారా దాఖలుపరచరాదు. అది పూర్తి చట్టవిరుద్ధం. కానీ ఈ నిబంధనలన్నింటినీ చుట్టచుట్టి పక్కన పెట్టి అడ్డగోలుగా పనికానిచ్చేసినట్లు చెప్పుకుంటున్నారు. ఇదే కార్యాలయంలో చిరుద్యోగిగా గతంలో పనిచేసిన ఓ ప్రబుద్ధుడు ఈ కథకు స్క్రీన్‌తో పాటు కథ, మాటలు, దర్శకత్వం.. ఇలా అంతా తానై వ్యవహారం నడిపి "భారీ బడ్జెట్" సినిమాని నిర్మించినట్లు ప్రచారం జరుగుతున్నది. రిజిస్టర్ కాబడుతున్న ఆస్థులు. ఏ ప్రాంతంలో ఉన్నాయో.. అవనలు రిజిస్ట్రేషనికి అర్హత కలిగినవా కాదా అనే విషయాలను డాక్యుమెంట్లలో ఎక్కడా ప్రస్తావించకుండా జాగ్రత్త పడ్డారట. లింకు డాక్యుమెంట్లు అవసరం లేదా సార్‌వివాదాలు లేనటువంటి ఏదేని ఆస్థి సబ్ రిజిస్ట్రార్ కారాలయంలో రిజిస్టర్ చేయాల్సి వచ్చిన సందర్భంలో విధిగా లింకు డాక్యుమెంట్ ప్రాధాన్యత ఉంటుందనే విషయం మనందరికీ తెలిసిందే. ఆది లేనప్పుడు ఆ లావాదేవీని "బోనాఫైడ్ ట్రాన్సెక్షన్గా" చూడరు. అస్తులు అమ్మేవారు లేదా కొన్నవారు ఇద్దరూ కూడా నిజాయితీతో మాత్రమే ఆ ప్రక్రియని పూర్తిచేయాల్సి ఉంటుంది. ఇందులో ఎక్కడ ఏమోసం జరిగినా అమ్మినవారు "బోనాఫైడ్ సెల్లర్గాను" కొన్నవారు "బోనాఫైడ్ పర్చేజర్ ను" వర్గీకరింపబడరని" ఇండియన్ ప్రాపర్టీ ట్రాన్స్ ఫర్ ఏక్ట్1882 లోని సెక్షన్7" చెబుతున్నది. అదేవిధంగా ఇదే చట్టంలోని సెక్షన్53 ప్రకారం అమ్మేవారికి సంపూర్ణ టైటిల్ లేనప్పుడు కొన్నవారికి హక్కులు బదలాయింపబడవు. అలాంటి రిజిస్టర్డ్ సేల్నాడ్ అనేది "వైడ్ ఎబిషియే" గా ప్రకటింపబడుతుంది. అంటే తొలినుంచీ డాక్యుమెంట్ కి విలువఉండదని దానర్థం. ఇంతకీ ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకంటే ట్రైబల్ ఏరియాలో రూల్స్ని తగలేసి, ప్రభుత్వాన్ని సమాజాన్నీ మోసం చేసి ఏదో తాత్కాలిక ప్రయోజనాలకోసం ఇలా తప్పుడు రిజిస్ట్రేషన్లు చేసుకుంటే కొన్నవారికీ అమ్మినవారికీ ఇద్దరికీ ప్రయోజనం ఉండదు. ఎందుకంటే ఏదోరోజున లోపాలు వీధినపడక ఆగదు. అప్పుడు భారీ మూల్యం చెల్లించుకోవాలి. అదేవిధంగా ఇందుకు బాధ్యులైన అధికారులు క్రిమినల్ కేసుల్లో ఇరుక్కుంటారు. "సమత వర్సెస్ స్టేటాఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన బెంచ్మార్క్ జడ్జిమెంటని ఒక్కసారి వీళ్ళు చదివితే 1/70 సవరణలు అమలులో ఉన్న ప్రాంతాల్లో ఎంత జాగ్రత్తగా ఉండాలో తెలుస్తుంది.

**– సంతకానికో రేటు చొప్పున వసూలు...**

ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన అధికారి గతంలో తాను పనిచేసి ప్రాంతాల్లో సైతం భారీగానే దండుకున్నట్లు తెలుస్తోంది. అయితే కొత్తగూడెంలో బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి మరీ ఎక్కువగా వసూలు చేస్తున్నట్లు అవగతమవుతోంది. సంతకం పెట్టాలంటే ఖచ్చితంగా తనకు డబ్బులు ఇవ్వాలని, లేదంటే పనులు చేయనని మరీ బెదిరించి డబ్బులు లాక్కుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఏమైనా అంటే రోజులు, నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటున్నారని, ఇదంతా దేనికని ఎంతోకొంత డబ్బులు ఇచ్చుకుంటున్నట్లు పలువురు వాపోతున్నారు. కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు తెలిసే అధికారులు ఈ శాఖకు గతంలో స్పష్టమైన ఆదేశాలున్నాయి. సర్వేనెంబర్లు.. పక్కా టైటిల్ లేకుండా ఇళ్ళను కేవలం డోర్ నెంబర్లమీద రిజిస్ట్రేషన్లు చేయకూడదని. కానీ అవేవీ పట్టించుకోకుండా కొత్తగూడెం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం బరితెగించిందనే నిందను మోస్తున్నది. ఈ సందర్భంగా పెద్దఎత్తున డబ్బు చేతులు మారిందనే ఆరోపణలూ సహజమే అయినా., ఇచ్చినవారు చెప్పరు, తీసుకున్నవారు అంతకన్నా నోరు మెదపరు... కాబట్టి దీన్నిక్కడ ప్రస్తావించడం తప్పవుతుంది. సరే అది వేరే విషయం. గ్రామ కంఠమని సర్టిపికెట్ ఉండదు. సర్వే నెంబర్ ఏమిటో అసలు డాక్యుమెంట్లో ప్రస్తావనే ఉండదు. మరి దీన్ని సబ్ రిజిస్ట్రార్ ఎలా అనుమతిస్తారో ఉన్నతాధికారులు తేల్చాల్సిన అంశం. ఏజెన్సీ ప్రాంతంలో కూడా అనధికారికంగా ఎలా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు, అసలు ఇప్పటి వరకు ఇలా ఎన్ని రిజిస్ట్రేషన్లు చేశారు, ఎంతెంత వసూలు చేశారు అనే విషయాలపై పూర్తి విచారణ జరిపించి సదరు అధికారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**– అలాంటివి ఏమీ లేవు: కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ వివరణ...**

కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు, ఆరోపణలపై కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్‌ను వివరణ కోరగా... నేను విధుల్లో చేరి నెల రోజులే అయింది కొత్తవి ఏవి ఇంకా రిజిస్ట్రేషన్ చేయలేదు. డబ్బులు తీసుకుంటున్నామని చెప్పడం ఆ వాస్తవం అవన్నీ కల్పితాలే. మా దగ్గర రిజిస్ట్రేషన్ కి వచ్చే వాళ్ళు చలాన్ కడితే చాలు రిజిస్ట్రేషన్ చేసేస్తాము. కానీ డబ్బులు తీసుకుంటున్నామని చెప్పడం మాత్రం పుకార్లు పుట్టించడమే. ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించడం అనేది తప్పు. ఒకవేళ అలాంటివి ఏమైనా జరిగితే కేస్ అవుతుంది. కదా ఇప్పటి వరకైతే నా పరిధిలో అలాంటివి ఏమీ జరగలేదు అని చెప్పారు.

## లక్షల దప్పులు... వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




**కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**

లక్షల దప్పులు... వేల గొంతులు మాదిగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు ఊరుగంటి అంజయ్య పిలుపునిచ్చారు.కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్ రోడ్‌లో ఆదివారం కరపత్రాలను ఆవిష్కరించారు.ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం లక్షల దప్పుకులు వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన ఈనెల 7న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున మాదిగలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి సతీష్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జీ పగిడిపల్లి ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాటిబండ్ల ప్రసాద్, మందరాజు, నంద్రు వెంకన్న, కోట రాంబాబు, గోపి సత్యనారాయణ, వంగూరి రమేష్, సుందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పేదోన్ని మరీంత పేదోన్ని చేసే బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నా..భిన్నం

**కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**



“దేశమంటే మట్టికాదోయ్... దేశమంటే మనుషులోయ్” అని మొదలుపెట్టిన బడ్జెట్ ఈ దేశ ప్రజల నోళ్లలో మట్టి కొట్టిన బడ్జెట్ అని కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహాంరెడ్డి ఆదివారం విమర్శించారు.రూ.12లక్షల ఆదాయం ఉన్నవాళ్ళకు పన్ను మినహాయింపులో కూడా కొర్రిలు పెట్టారన్నారు.దేశంలో రెండున్నర 3కోట్ల జనాభా పన్ను కట్టే వారికి తప్ప బీదవానికి ఈ బడ్జెట్ వల్ల ఉపయోగం ఏమీ లేదన్నారు.దేశంలో రూ.100ల నుంచి 150ల ఆదాయం సంపాదించుకొని దాంతోనే జీవనం సాగించే పేదవానికి ఒరిగిందేంటని ప్రశ్నించారు.పేదవాడి గురించి ఆలోచించని బడ్జెట్ అవసరామా..? ఈ దేశానికి మంచినీల్ళలాగా రోజు ఖర్చు చేసే బడ్జెట్‌గా ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రానికి ఒట్టి చేతులు చూపించిన పరిస్థితి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ ఎంపీలు, కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ కూడా తెలంగాణకు నిధులు తీసుకురాలేని అసమర్ధులన్నారు.ముమ్మాటికి బడ్జెట్ చెత్త కుండీలో చెత్తలాంటిదని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు మొండి చెయ్యి చూపిన బీజేపీకి భవిష్యత్‌లో ప్రజలే గుణపాఠం చెప్తారన్నారు.

## భారత బడ్జెట్ కాదు... బీహార్ బడ్జెట్..

**కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**



బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం శోచనీయమని సీపీఎం పార్టీ జిల్లా నేత దుగ్గి కృష్ణ ఆదివారం అన్నారు.కామేపల్లి సీపీఎం పార్టీ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... కేంద్ర ఆర్ధిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి పైసా కూడా కేటాయించలేదని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్షత స్పష్టంగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు.తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల సామాన్యులకు లబ్ధి లేదని ఆయన ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రం అడిగిన వాటికి సంబంధించి బడ్జెట్‌లో ఏలాంటి కేటాయింపులు జరగలేదని మండిపడ్డారు.రాష్ట్రం నుంచి గెలిచిన 8మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికి తెలంగాణకు కేంద్రం నుంచి తెచ్చింది ఏమీ లేదన్నారు.

## అన్నదానానికి మాజీ ఎమ్మెల్యే కందాళ విరాళం



**కూసుమంచి, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త) :**

శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి స్వాముల ఆహ్వాన మేరకు తిరుపతమ్మ స్వాములు అన్నదాన కార్యక్రమానికి పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి రూ.50వేలు ఆర్థిక సాయం అందించారు. ఆదివారం కూసుమంచి మండలం ధర్మ తండా గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి వారి స్వాముల ఆహ్వాన మేరకు కందాళ ఉపేందర్ రెడ్డి హాజరై అన్నదానం కార్యక్రమం నిర్వహించి 45 రోజుల నిమిత్తం పూజా ఖర్చులకు కందాళ ఉపేందర్ రెడ్డి 50వేల రూపాయలు సహాయం అందించినట్లు స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, జిల్లా నాయకులు మల్లేడి వెంకన్న, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, గురు స్వాములు, రంగా, బానోత్ సురేష్ స్వామి, వడ్త్యా బాలకృష్ణ, వడ్త్యా సైదులు, ఉమేష్, పడిశాల గోపి, నూకల మల్లయ్య, దాసరి వెంకన్న, నారాయణ శంకరు, నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రమణ కుటుంబానికి కందాళ పరామర్శ



**కూసుమంచి, ఫిబ్రవరి2 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండల నమస్తేతెలంగాణ విలేకరి దేవులపల్లి రమణ తండ్రి దేవులపల్లి శివరామయ్య శాస్త్రి ఇటీవల కాలంలో అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదివారం రమణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శివరామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, జిల్లా నాయకులు మల్లీడి వెంకన్న, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, అర్వపల్లి ఉపేందర్, నాగయ్య, సతీష్, కట్ల నాగేశ్వరరావు, దమాళ్ల కోటి, వడ్త్యా బాలకృష్ణ, వడ్త్యా సైదులు, ఉమేష్, పడిశాల గోపి, నూకల మల్లయ్య, దాసరి వెంకన్న, నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మద్దులపల్లిలో కల్తీ బిక్షం మృతి

**కామేపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామంలో కల్తీ బిక్షం (73) ఆదివారం మృతి చెందారు.గ్రామీణ పేదల సంఘం నాయకులుగా కొనసాగుతూ పార్టీ కార్యకలాపాలను నిర్వహిస్తున్న నాయకులు కల్తీ ఎర్రబాబు తండ్రి బిక్షం మృతి చెందారు.వారికి వారి కుటుంబానికి భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్కిస్టు లెనినిస్ట్) యుసీసీఆర్ఐ (ఎంఎల్) ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది.అడవి మద్దులపల్లిలో మొట్ట మొదటిగా భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్కిస్టు లెనినిస్ట్) యుసీసీఆర్ఐ (ఎంఎల్) పార్టీని స్థాపించిన నుండి అనుబంధ గ్రామీణ పేదల సంఘంలో చేరి చివరి వరకు కొనసాగారు.కల్తీ బిక్షంకి భార్య, ఇద్దరు కుమారులు కలరు.వారిని పార్టీ నిర్మాణం నుంచి పార్టీ కార్యకలాపాలకు సహకరిస్తూ ఉద్యమాలలో పాల్గొంటూ భార్య, భర్తలిద్దరూ అండగా తోడుగా ఉంటూ తమ ఇంటి నుంచి ఇద్దరు కుమారులను పార్టీకి వాలంటరీగా అందించడంతో పాటు కల్తీ ఎర్రబాబుని పార్టీ నాయకులుగా ప్రోత్సహిస్తూ ఇంటికి వచ్చిన కార్యకర్తలన, శ్రేయోభిలాషులకు వారి పట్ల వారు వారి కుటుంబం అంతా ఎంతో ఆత్మవిశ్వాసాన్ని కలిగి కొనసాగారు.

# నేరాలు-దారుణాలు

## అక్రమ కలపను స్వాధీనం చేసుకున్న ఫారెస్ట్ సిబ్బంది



**ఆళ్లపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవా ర్త**

మండల కేంద్రంలో అక్రమంగా నిల్వ ఉన్న టేకు కలపను స్వాధీన పరుచుకున్న సంఘటన నడిమిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని లొద్దుగూడేం గ్రామంలో చోటు చేసుకున్నది. వివరాల్లోకెళ్తే ఆదివారం కాచనపల్లి రేంజి పరిధిలో నడిగూడెం గ్రామపంచాయతీ లో లొద్దుగూడెం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉన్న సుమారు 60 వేల రూపాయలు టేకు కలపను ఎఫ్ ఆర్ ఓ చలపతి ఆదేశాల మేరకు ఫారేస్ట్ సెక్షన్ అధికారి వెంకన్న ఆధ్వర్యంలో ఫారెస్ట్ సిబ్బందితో టేకు కలపను స్వాధీన పరుచుకున్నారు. ఇట్టి కలప సుమారు 60 వేల రూపాయలు విలువ ఉంటుందని వారన్నారు.అనంతరం ఆ టేకు కలపను ట్రాక్టర్ సహాయంతోఇల్లందు ఫారెస్ట్ టింబర్ డిపోకి తరలించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కూసుమంచి, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త) :**

మండలంలోని నాయకన్ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 1988 89 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బాణాల కోటిరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. 36 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఆదివారం ఈ ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ముందుగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు రాజయ్య, బుచ్చయ్య, శేఖర్ రెడ్డి, శ్రీనివాస బట్టార్, విజయ శ్రీ మేడం, దేవదానం ఉపాధ్యాయులచే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన అబ్ ఖాన్, వెంకటేశ్వరరావు, తారకాచారి ఉపాధ్యాయులకు, ఆనాడు తమ తోటి విద్యార్థులైన సత్యనారాయణ, హరి ప్రసాద్, అశోక్, గోపయ్య, వీరయ్య, సత్యనారాయణ మరణించడంతో వారి ని స్మరించుకుని రెండు నిమిషాల పాటు మోనం పాటించారు. అనంతరం వివిధ ప్రాంతాలలో ఉన్న పూర్వ విద్యార్థులు తమ పరిచయ కార్యక్రమాన్ని చేసుకుని తమ అధ్యాపకులను గౌరవంగా జ్ఞాపికలు శాలువాలతో సత్కరించుకున్నారు. భోజన కార్యక్రమాల అనంతరం చదువుకునే రోజులలో తమకు జరిగిన అనుభవాలను చిన్ననాటి జ్ఞాపకాలను అధ్యాపకులు, తమ తోటి సహచరులతో పంచుకున్నారు. అనంతరం ప్రతి ఒక్కరికి 1989వ సంవత్సరము ప్రత్యేక జ్ఞాపికను ఇచ్చి ఒకరినొకరు ఆలింగనం చేసుకొని తమ తీపి జ్ఞాపకాలను 36 సంవత్సరాల తర్వాత ఇప్పటి అనుభవాలను చర్చ చేసుకొని ఆనంద బాష్పాల మధ్య తమ పూర్వ విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఆనందంగా చేసుకోవడానికి నిర్వాహకులుగా సహకరించిన వడ్డేబోయిన వెంకయ్య, రవీందర్ రెడ్డి, నిమ్మరబోయిన నాగేశ్వరరావు, టి కిరణ్ కుమార్, బానోతు హర్జా, నాయక్, కాంపెల్లి నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భవాని, కరుణ శ్రీ, మోదుగు వీరభద్రం, టి రవికుమార్, ఉల్లోజు వెంకటస్వామితో పాటుగా 41 మంది పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం కేసు నమోదు

**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఓ కళాశాలలో ఇంటర్ చదువుతున్న బాలిక అదృశ్యం ఘటన శనివారం చోటుచేసుకుంది . ఈ ఘటనకు సంబంధించి బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్లో ఆదివారం కేసు నమోదు అయింది. ఈ ఘటనకు సంబంధించి ఎస్సై రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఓ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని (17) శనివారం తన బంధువులు వచ్చారని కళాశాల నుంచి అనుమతి తీసుకుని బయటకు వెళ్లింది. ఎంత సేపైనా తిరిగి రాకపోవడంతో కళాశాల బాధ్యులు తల్లిదండ్రులకు సమాచారం అందించి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై రాజేశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




# కేంద్రబడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

**- పినపాక ఎమ్మెల్యే**

**పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 02 :* పార్లమెంట్‌లో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్రప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రమంటే ఎంత చిన్నచూపు ఉందో మరోసారి పార్లమెంట్ సాక్షిగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కనపడుతుందన్నారు. నాలుగుకోట్ల మంది తెలంగాణ ప్రజలు బడ్జెట్‌పై ఎంతో ఆశతో ఎదురుచూశారని వారి ఆశలపై కేంద్రప్రభుత్వం పూర్తిగా నీళ్లుచల్లిందన్నారు. త్వరలో బీహార్‌లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆరాష్ట్రానికి బడ్జెట్‌లో ఎక్కువ ప్రాధాన్యత కనిపించింద న్నారు. అన్నిరాష్ట్రాలకు బడ్జెట్ కేటాయింపుల్లో సముచితస్థానం కల్పించాల్సిన కేంద్రం ఏకపక్షంగా వ్యవహరించిం దన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయింపుల్లో ఎక్కువ ప్రాధాన్యత కల్పించి తెలంగాణ రాష్ట్రానికి మరోసారి తీరని అన్యాయం చేసిందన్నారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన



కోసం బడ్జెట్ ప్రసంగంలో దాని ఊసే లేదన్నారు. పెద్దఎత్తున రైతులు దేశవ్యాప్తంగా మద్దతుధరల కోసం ఆందోళనలు చేస్తున్నప్పటికీ కనీసం మద్దతుధరపై ఆలోచన కూడా చేయలేదని ఇది కేవలం కార్పోరేట్‌శక్తుల అనుకూల బడ్జెట్ అని అన్నారు. రాష్ట్రప్రజలు బీజేపీ పార్టీకి 8మంది ఎంపీలను గెలిపించినప్పటికీ తెలంగాణ నుంచి కేంద్రప్రభుత్వంలో ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ రాష్ట్రానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. పూర్తిగా తెలంగాణ రాష్ట్రంపై కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో వివక్ష చూపిందని ఆయన తెలిపారు.

## సింగరేణి ఉత్తమ అధికారి డీజీఎం(పర్సనల్) రమేష్‌కు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 02 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఉత్తమ అధికారి డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్‌ను ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయూనియన్ వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు మాట్లాడుతూ.. ఏరియా ఉత్తమ అధికారిగా ఎంపికైన స్ఫూర్తితో సింగరేణి యాజమాన్యం నుంచి ఏరియా కార్మికవర్గానికి మరిన్ని సంక్షేమ ఫలాలు అదేవిధంగా సేవలు అందేలా పనిచేయాలని కోరారు. ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి నాయకులు ఎస్.గట్టయ్యయాదవ్, అబ్దుల్ రవూఫ్, షాబుద్దీన్, బానోత్ కృష్ణ, బుర్రా వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, రామారావు, అశోక్, అజిత్, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రబడ్జెట్‌లో రాష్ట్రానికి గుండుసున్నా

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ**

**జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 02 :*



కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి గుండుసున్నా మిగిల్చిందని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. జాతీయపార్టీలు తెలంగాణ ప్రయోజనాలు కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో రుజువైందన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో 8మంది ఎంపీలను గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే ఆ 16మంది కలిసి కేంద్రబడ్జెట్‌లో తెలంగాణాకు తెచ్చింది అక్షరాలా గుండుసున్నా అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడవలసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఈరోజు ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండోఏడాది తెలంగాణాకు చిల్లిగవ్వ కూడా తీసుకురాలేకపోయిన బీజేపీ కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రబడ్జెట్‌లో తెలంగాణాకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలాలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన తెలిపారు.

## నేడే జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

*పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 2.*

మండలంలో గత 10 సంవత్సరాల నుంచి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిస్ట్ కప్ క్రికెట్ టోర్నమెంట్ నేడు ప్రారంభం కానుంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ అధికారులు, తాజా,మాజీ ప్రజాప్రతినిధులు,ఫ్రంట్ లైన్ వారియర్స్, జర్నలిస్టులు క్రికెట్ టోర్నమెంటుకు హాజరు అవతారని జర్నలిస్ట్ మిత్రులు తెలిపారు. గోపాలరావుపేట గ్రామశివారులో గల ప్రాంతంలో పూర్తిస్థాయిలో పిచ్ ను అందుబాటులోకి తెచ్చినట్లుగా తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించే క్రీడలకు ప్రతి ఒక్కరూ తమ ఐడి కార్డు చూపించాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మ్యాచ్ లు ప్రారంభమవుతాయని తెలిపారు. జర్నలిస్టులు బిల్లా నాగేందర్,ననప భరత్,,బూర శంకర్, కిసరి సుధాకర్ రెడ్డి,కట్టా శ్రీనివాస్,మహేష్ రెడ్డి సంతోష్, నాగేష్, కోటి, దిలీప్, బిటిపిఎస్ ఉద్యోగి సిద్దెల హుస్సేన్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుడు తోలేం పరమయ్య మృతి

*పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 2.*

మండల పరిధిలోని అమరారం గ్రామానికి చెందిన సిపిఎం మండల కమిటీ సభ్యులు తోలేం పరమయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం,పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, పరమయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే కొండంత అండ అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. జానంపేట గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనికి చెందిన ఓ వివాహా శుభకార్యంలో పాల్గొని నూతన వధువు వరుడు లక్ష్మి ప్రసన్న సందీప్‌లను ఆశీర్వదిం చారు. మండల అధ్యక్షులు రామనాథం,నాయకులు కొరసా ఆనంద్,లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ హరీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యంత ఉత్సాహంగా ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నీ

**- ఫ్రెండ్లీ కప్‌ను కైవసం చేసుకున్న పోలీస్ జట్టు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 02 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో మణుగూరు ప్రెస్ అండ్ ఫ్రంట్‌లైన్ ఆఫీసర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్-2025 ఆదివారం నిర్వాహించారు. అత్యంత ఉత్సాహంగాఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్-2025 జరగ్గా మణుగూరు పోలీస్‌శాఖ జట్టుకు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి, ఏరియా సింగరేణి జట్టుకు ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మీపతిగౌడ్, ప్రభుత్వ అధికారుల జట్టుకు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ప్రెస్‌క్లబ్ జట్టుకు అధ్యక్షులు పి.వెంకటేశ్ నాయకత్వం వహించారు. సింగరేణి-ప్రెస్‌క్లబ్ మొదటిమ్యాచ్‌లో సింగరేణి జట్టు విజయం సాధించింది. రెండవ మ్యాచ్ పోలీస్-ప్రభుత్వ అధికారుల మ్యాచ్‌లో పోలీస్ జట్టు విజయం సాధించింది. తర్వాత పోలీస్-సింగరేణి జట్టు మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పోలీస్ జట్టు విజయం సాధించి కప్‌ను కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మీపతిగౌడ్, డీఎస్పీ రవీందర్‌రెడ్డి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డాక్టరన శేషగిరిరావు, తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, సీఐలు ఎస్.సతీష్‌కుమార్, అశోక్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పి.వెంకట్, మార్తి శ్రీనివాసరావు, షాబీర్‌పాషా, ఎస్సైలు, ప్రెస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతో మానసికోల్లాసం

**- మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి**

**- మంచి స్నేహసంబంధాలు**

**- మణుగూరు ఏరియా**

**ఇన్‌చార్జి జీఎం లక్ష్మీపతిగౌడ్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 02 :* క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుందని, నిత్యం పనిఒత్తిడితో ఉండేవారు కొంత ఆహ్లాదకరం గడపవచ్చునని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో నిర్వహించిన మణుగూరు ప్రెస్ అండ్ ఫ్రంట్‌లైన్ ఆఫీసర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్-2025 విజేతలకు




బహుమతులు అందజేసి మాట్లాడారు. క్రికెట్ మ్యాచ్ ఆడటం ద్వారా ప్రతిఒక్కరికి ఆటవిడుపుతో పాటు మంచి క్రీడాస్ఫూర్తి వస్తుందన్నారు. ఫిట్‌నెస్‌పై కాన్ఫిడెన్స్ కలుగుతుందన్నారు. అనంతరం మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మీపతిగౌడ్ మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం పోలీస్, ప్రెస్, నిత్యం పనిఒత్తిడిలో ఉండే ప్రభుత్వ, సింగరేణి అధికారుల మధ్య మంచి సత్సంబంధాలు ఉండేందుకు ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంటు దోహదపడుతుందన్నారు. ఇలాంటి స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లు అప్పుడప్పుడు నిర్వహించుకోవాలన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మీపతిగౌడ్, డీఎస్పీ రవీందర్‌రెడ్డి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డాక్టరన శేషగిరిరావు, సీఐలు ఎస్.సతీష్‌కుమార్, అశోక్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పి.వెంకట్, మార్తి శ్రీనివాసరావు, షాబీర్‌పాషా, ఎస్సైలు, ప్రెస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది సంక్షేమ బడ్జెట్

## ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ

## బిజెపి జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి

*భూపాలపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి గారు పేపర్ ప్రకటన విడుదల చేయడం జరిగిందిపేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకం తెలంగాణ ప్రజలకు వరం ఈ బడ్జెట్ తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేనివిధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది తెలంగాణలో 50 లక్షల మందికిపైగా రైతులకు రూ.5 లక్షదాకా రుణం పొందే అవకాశం కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవాలి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం గొప్ప క్నా ర్యపత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్ కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది. పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారుల, యువ పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన బడ్జెట్ ఇది. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరం. ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక చర్య. గత 75 ఏళ్లలో మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదు.అట్లాగే ఇది సంస్కరణల బడ్జెట్. 2027నాటికి అమెరికా, చైనా తరువాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే ఆ దిశగానే ఈ బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. ప్రియతమ ప్రధానమంత్రి



నరేంద్రమోదీగారి ఆధ్వర్యంలో ఇంత గొప్ప బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది.

తెలంగాణసహా దేశంలో లక్ష రూపాయల లోపు జీతభత్యాలు పొందే ఉద్యోగులంతా ఇకపై పన్ను కట్టాల్సిన అవసరం లేకపోవడం గొప్ప విషయం. తద్వారా ఒక్కో ఉద్యోగికి సగటున రూ.80 వేలు ఆదా అయ్యే అవకాశముంది. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయి. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముంది. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముంది. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతోపాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ రైతులకు వరం. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్(రుణం) లభించే అవకాశముందన్నారు. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని కోరుతున్నామన్నారు. వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా ధన ధాన్య క్రిషి యోజన పథకంను ప్రవేశపెట్టడం హర్షణీయం. పప్పు దినసుల కోసం ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతోపాటు జాతీయ పత్తి కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతోపాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముంది. ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్ లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామం. ఎంస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుండి రూ.10 కోట్లకు పెంచడంతోపాటు స్టార్టప్ లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోంది. విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్ ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్ లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ గారు పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉంది. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న క్రుషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరుతున్నారు. మొత్తంగా నిర్మలా సీతారామన్ గారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ (202526) దేశ గతిని మర్చబోతుంది. దేశమంటే మట్టి కాదోయ్ , దేశమంటే మనుషులోయ్ అన్నట్లుగా, ఈ దేశంలోని 90 శాతం పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలను, అభివృద్ధిని కాంక్షిస్తూ రూపొందించిన బడ్జెట్ చరిత్రలో నిలిపోతుందనడంలో ఎలాంటి సందేహమూ లేదనీ అన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## మాజీ ప్రజా ప్రతినిధులు ఇంట్లో మున్సిపల్ వర్కర్స్ పనిచేయకుండా చూడండి: జలాల్

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త:*



కొత్తగూడెం మున్సిపాలిటీలో గత నెల మున్సిపల్ పాలకవర్గం గడువు ముగిసినప్పటికీ అనేక వార్డులలో మున్సిపల్ కార్మికులు ఆయా మాజీ ప్రజాప్రతినిధుల ఇండ్లలో పని చేస్తుండడం బాధాకరమని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ అన్నారు. మున్సిపల్ వర్కర్స్ ను వార్డులలో ప్రజా అవసరాల కోసం ఉపయోగించుకోవాలని ఇన్చార్జి వార్డు ఆఫీసర్స్ ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. ఇన్చార్జి వార్డ్ ఆఫీసర్స్ మరియు సంబంధిత మున్సిపల్ అధికారులు మాజీ ప్రజా ప్రతినిధుల మీద ప్రతి అవసరానికి సలహాలు సూచనలకు ఆధారపడకుండా అధికారులంతా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజలతో ప్రభుత్వ అధికారులు నేరుగా సంబంధాలు కొనసాగించాలని అప్పుడే సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించబడతాయని అధికారుల దృష్టికి వస్తాయని ఆయన తెలిపారు. మున్సిపల్ వర్కర్లను ప్రజా అవసరాలకు కాకుండా మాజీల ఇండ్లలో అవసరాలు తీర్చేందుకు ఎక్కడ కనిపించిన అలా తమ దృష్టికి వచ్చిన ఊరుకునేది లేదని దీనిపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు అమలు చేసేలా సద్బుద్ధి ప్రసాదించాలని మహాత్మునికి వినతి

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త:*

భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్ముడి విగ్రహానికి నివాళులు అర్పించి ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా వారికి సద్బుద్ధిని మహాత్ముడు ప్రసాదించాలని మహాత్ముడి విగ్రహానికి వినతి పత్రం సమర్పించి మాట్లాడిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంకుబాపన అనుదీప్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాపు సీతలక్ష్మి,తొగరు రాజశేఖర్, పవన్ నాయక్ , హుస్సేన్, పెటర్ రాజేష్, మాధవిలత, శివ, మైనుద్దీన్, ఖాజా, షరీఫ్, షమ్మీ, మోరే చాణిక్య, శ్రీకాంత్, పూర్ణ చందర్ రావు, సింధు తపస్వి, అక్బర్, ఐలయ్యా, జాహీద్, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన దేశీ తరగతులు

*మల్హర్ రావు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ పరిధిలో గల ఐదు మండలాల ఎరువుల డీలర్ల శిక్షణ కార్యక్రమమైన దేశీ తరగతులు ఆదివారంతో ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో తరగతుల నిర్వాహకులు నారాయణ, ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని మల్హర్ రావు,కాటారం, మహాదేవ్ పూర్ మరియు మహా ముత్తారం మండలాల 40 మంది ఎరువుల డీలర్లతో ఏర్పాటు చేసిన దేశీ తరగతులు 48 వారాలపాటు విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా శిక్షణలో పాల్గొన్న డీలర్లకు వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాల గురించి క్షేత్రస్థాయి తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. తద్వారా ఎరువుల డీలర్లు వివిధ రకాల పంటల సాగులో అనుసరించవలసిన సాగు పద్ధతులను నేర్చుకోవడం జరిగిందని ఇట్టి అనుభవం ఎరువులు మరియు పురుగుమందుల విక్రయ సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. శిక్షణ పొందిన డీలర్లకు పరీక్ష అనంతరం ఉత్తీర్ణులైన డీలర్లకు డిప్లమా సర్టిఫికెట్ అందించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో ప్రొఫెసర్ శ్రీనివాస్ మరియు డీలర్లు పాల్గొన్నారు.

# గిరిజనులకు కేంద్ర బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం

*భూపాలపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపుల్లో గతంలో ఎన్నడు లేని విధంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ నాయక్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు. వికసిత్ భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలో నెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులున్నాయని విమర్శించారు. మొత్తం 50,65,345 కోట్ల బడ్జెట్లో దేశ గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయింపులు చేయాల్సిన 7 శాతం ప్రకారం గిరిజన సబ్ ప్లాన్ కు 3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు గత ఏడాది 13,000 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్లో అదనంగా కేవలం 1925 కలిపి 14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పోరేట్లు,బడా కాంట్రాక్టర్లు, ధనవంతుల ప్రయోజనాలకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేసిందని అన్నారు. ఉన్నత విద్యలో గిరిజన విద్యార్థులను మరింత ప్రోత్సహించాల్సిన కేంద్ర ప్రభుత్వం గతేడాది 240 కోట్లు కేటాయించగా ఈ ఏడాది కేవలం 2 కోట్లు మాత్రమే కేటాయించడం దేనికి సంకేతమో కేంద్రం ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు గతేడాది 440కోట్లు కాగా ఈ ఏడాది 313కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు గతేడాది 2432 కోట్లు కేటాయించగా ఏడాది 30 కోట్లు మాత్రమే అదనంగా పెంచి చూపించారన్నారు. దేశంలో గణనీయంగా పెరుగుతున్న గిరిజన విద్యార్థుల సంఖ్యతో పోల్చుకుంటే ఇవి ఏమాత్రం సరిపోవని ఆందోళన వ్యక్తం చేశారు. అర్థంపర్థం లేని పథకాల పేర్లు పెట్టి గిరిజనులను మాయ చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ధరిత్రి ఆబా జన్ జాతీయ గ్రామ్ వికాస్ అభ్యాన్ పథకానికి గతేడాది కేటాయించిన 500 కోట్లు ఖర్చు చేయకుండానే ఈ ఎడాది ఏకంగా 2000 కోట్లకు పెంచిందని అన్నారు. రాజ్యాంగబద్ధంగా 275(1) అధికరణ ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత గిరిజనుల అభివృద్ధికి గ్రాంట్ గా ఇవ్వాల్సిన నిధులను సైతం పెంచకపోవడం దుర్మార్గమని ఆరోపించారు. దీనికి గతేడా 1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయించలేదని వాపోయారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా ఎన్నికల



ముందు హడావిడిగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో గిరిజన యూనివర్సిటీని నిర్మించి ప్రారంభిస్తా మని ప్రకటించారు. కానీ ఈ బడ్జెట్లో ఆంధ్ర తెలంగాణ యూనివర్సిటీలకు కలిపి ఒక్క రూపాయి కూడా కేటాయించ కుండా గిరిజనులను మోసం చేసిందని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు హక్కుగా కేటాయింపులు చేయాల్సిన గిరిజన సబ్ ప్లాన్ లో సైతం గిరిజనుల అభివృద్ధికి ఏమాత్రం సంబంధంలేని వాటిలో భారీగా కేటాయింపులు చూపడం అన్యాయమన్నారు. దేశవ్యాప్తంగా గిరిజన తెగల్లో పెరుగుతున్న నిరుద్యోగాన్ని రూపుమాపే విధంగా చిన్న పరిశ్రమలు, స్కిల్ డెవలప్మెంట్, ఉపాధి వంటి రంగాల్లో నిధులను అధికంగా కేటాయించకపోవడం బాధాకరమని అన్నారు. గిరిజనుల్లో పేదరికం,అనారోగ్యం రోజు రోజుకు పెరుగుతోందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసిన తరుణంలో కూడా ఉపాధి హామీ పథకం, ఆరోగ్యం వంటి కీలక రంగాల నిధుల్లో కోత పెట్టడం కేంద్ర బిజెపి ప్రభుత్వం యొక్క బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని తీవ్రంగా ఆరోపించారు.

# కేంద్ర బడ్జెట్ లెక్కల్లో ఉమ్మడి జిల్లాకు దక్కని కేటాయింపులు

## మళ్లీ నిరాశపరిచిన బయ్యారం ఉక్కు అంశం.

*పాల్వంచ టౌన్, , ప్రభాత వార్త:*

ది.2025న పాల్వంచ పట్టణ పరిధి.16 వ వార్డు సోనియా నగర్ లో సిపిఐ గ్రామ శాఖ మహాసభ భూక్య బిక్కులాల్ అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా ముత్యాల విశ్వనాథం గారు పాల్గొని మాట్లాడుతూ... ఎప్పటిలాగే ఈసారి కూడా కేంద్ర బడ్జెట్లో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన కీలక అంశాలకు చోటు దక్కలేదని. ప్రధానమైన సమస్యలకు కూడా ఎటువంటి పరిష్కారం లభించలేదని. ముఖ్యంగా రాష్ట్ర విభజన హామీల లో ఉన్న బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు



అంశం ప్రతి పాదిత రైల్వే లైనుకు దక్కని నిధులు నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావనకు రాలేదని. మన జిల్లా కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ ఏర్పాటుకు నిధులు కేటాయించలేదు, ధనిక కార్పొరేట్ వర్గాలకు కొమ్ము కాసేదిగా ఉంది ఉపాధి రంగాలను విస్మరించడం, వ్యవసాయ రంగం పట్ల ఉదాసీన వైఖరి అవలంబించారు. వ్యవసాయ అభివృద్ధికి తగిన కేటాయింపులు జరపలేదు పేదవాళ్లను మరింత పేదలుగా సంపన్నులను మరింత సంపన్నులుగా చేసే బడ్జెట్ అని. ఉపాధి హామీకి నామమాత్రపు కేటాయింపులు చేశారని, భీమా రంగంలో నూరు శాతం ఎఫ్ డి ఐ లను ఆహ్వానించటం ప్రైవేటీకరణకు మోడీ సర్కార్ పెద్దపీట వేసిందని ఎద్దేవా చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు ఈ సభలో పాల్వంచ పట్టణ, మండల కార్యదర్శులు: అడుసుమిల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు నాయకులు: శనిగరపు శ్రీనివాస్, నిమ్మల రాంబాబు, బొమ్మెన సత్యనారాయణ, నరహరి నాగేశ్వరావు, కృష్ణ, ఆదినారాయణ, సుభద్ర, బానోత్ బాల్ సింగ్, సక్రు, బిక్షం, రవి, రామకృష్ణ .శాఖ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అందరూ కలవడం చాలా సంతోషంగా ఉంది...

## ఆత్మీయ అమ్మేళనం మళ్ళీ మళ్ళీ జరుపుకుందాం...

*కొత్తగూడెం, ప్రభాతవార్త:*

పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థులు మళ్ళీ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, మళ్ళీ స్కూల్ డేస్ ని గుర్తు చేసుకోవడం మర్చిపోలేనిదని నాటి ఉపాధ్యాయులు ఉద్ఘాటించారు... రుద్రంపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 200607 పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కొత్తగూడెం లోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. కంపాటి రవి, రాజ్ కుమార్ లు కలిసి ఎక్కడో ఉంది తమ తమ విధుల్లో నిమగ్నమైన నాటి విద్యార్థులను ఒకే వేదిక పైకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకల్లో



నాడు తమకు విద్యా బోధన చేసిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వవిద్యార్థులు ఒక్కొక్కరుగా తాము ప్రస్తుతం చేస్తున్న విధులు, తమ కుటుంబ వివరాలు ఇలా అన్ని విషయాలు అందరితో పంచుకున్నారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ప్రస్తుత సమాజం లో మనం ఎలా ఉండాలి, సంసారం జీవితం, పిల్లల భవిష్యత్తు గురించి తీసుకోవాల్సి న విషయాలను వివరించారు. మీరు ఇప్పటి నుంచి ఐయిన అందరూ కలిసి మెలిసి ఒకరి కష్టసుఖల్లో మరొకరు పాలుపంచుకోవాలి అని చెప్పారు. ఇక్కడ కేవలం విద్యార్థులు మాత్రమే కాదు ఉపాధ్యాయులు కూడా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు లాజరస్, దేవదాస్, నర్సింహారెడ్డి, రామ్మోహన్ రావు, భద్రం, సీతారామమ్మ మేడమ్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం జ్ఞాపికలు అందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి భోజనం చేశారు. సరదాగా సందడి చేశారు. ఆటపాటలతో అల్లరి చేసారు. నాటి స్మృతులు గుర్తు చేసుకున్నారు. ఫోటోలు దిగారు... ఈ కార్యక్రమంలో అనూష, తిరుపతి రావు, శేఖర్, ప్రియాంక, బండ నందిని, తాజుద్దీన్, సుధీర్, మల్లికార్జున్, ఆనంద్, అశోక రాణి, భవాని, ప్రియాంక, పద్మ, శివకుమార్, ప్రతాప్, పార్వతి, ఉమ, నవీన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## గొంగడి త్రిష మన జిల్లా కావటం గర్వకారణం : కలెక్టర్

*కొత్తగూడెం , ఫిబ్రవరి 2 , ప్రభాత వార్త:*





ఆదివారం మలేషియాలో జరిగిన అండర్ 19 మహిళల ప్రపంచ కప్ ఫైనల్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వాసి గొంగడి త్రిషకు జిల్లా ప్రజలందరి తరఫున జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందనలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పేరును ప్రపంచ వేదికలో నిలబెట్టి, ఈరోజు చివరి మ్యాచ్లో అద్భుతంగా రాణించి బౌలింగ్ మరియు బ్యాటింగ్ లో ఉత్తమ ప్రదర్శన ద్వారా ఇండియా టీం అండర్ 19 ప్రపంచ కప్ సాధించడానికి ముఖ్య కారణమై, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా నిలిచినందుకు త్రిషకు జిల్లా ప్రజలందరి తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా ప్రజలందరి తరఫున త్వరలోనే ఆమెను ఘనంగా సత్కరించినున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## వైభవంగా వసంత పంచమి అభిషేకములు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో , శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్లో వేంచేసియున్న కోదండ రామాలయంలో, వేణుగోపాలస్వామి ఆలయంలో ఆదివారం సరస్వతిదేవి ఆవిర్భవించిన, పుట్టిన రోజు సందర్భంగా మాఘ వసంత పంచమి సందర్భంగా అభిషేకములు, వసంత పంచమిపూజలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు,పూజలు అత్యంత వైభవంగా జరిగాయి.

## వ్యవసాయ రంగానికి మైనార్టీస్ కి మొండి చెయ్యి : ఖరేషి

*కొత్తగూడెం , ఫిబ్రవరి 2, ప్రభాత వార్త:*



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ 50.65 లక్షల కోట్లయితే తెలంగాణకు మరియు మైనార్టీ లకు మొండి చేయి చూపించడాన్ని బీహార్ రాష్ట్రం పై తల్లి ప్రేమ చూపించారని మధ్యతరగతి వ్యక్తిగత ఆదాయపు పన్ను 12 లక్షలు సెక్షన్ 87 ఏ రిబేట్ పెంచుతూ 75000 చేయడం మధ్యతరగతికి కొంత ఊరాటం కలిగిందని అయితే మోడీ గారు వచ్చిన 11 సంవత్సరాల తర్వాత ఇదే మొదటిసారి అని మధ్యతరగతి పై చూపిన ప్రేమ అని చెప్తూ దేశ జనాభాలో 8.5 కోట్ల మంది 6.63 ఇన్కమ్ టాక్స్ పేయర్స్ ఉన్నారని వీటిలో జీరో టాక్స్ పేయర్ ఐదు కోట్ల మంది ఉంటారని మధ్యతరగతి కేవలం 2.3 టాక్స్ పేయర్స్ ఉన్నారని ఆర్థిక మంత్రి 12 లక్షలు వరకు నో టాక్స్ చెప్తూ ఆనంద పడుతున్నారని. వ్యవసాయ రంగానికి మైక్రో మరియు చన్న తరహా పరిశ్రమలకు, వ్యవసాయ రంగానికి తెలంగాణ రాష్ట్రానికి మరియు, మైనారిటీలకు మొండి చేయి చూపించారని నయీమ్ ఖురేషి పేర్కొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశ దరఖాస్తు గడువు పెంపు ప్రిన్సిపాల్ ఎన్.అరుణ క్రాంతి

*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త:*

ఎస్సి, ఎస్టీ, బిసి గురుకులాల్లో 5వ, తరగతి ప్రవేశాల గడువు ఈ నెల 6 వ, తారీఖు వరకు పొడిగించడమైనదని ఈ సదవకాశాన్ని అందరూ వినియోగించు కావాలని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాల ప్రిన్సి పాల్ ఎన్.అరుణ క్రాంతి అన్నారు. జనవరి 2 తారీఖు వరకు గడువు ముగిసినప్పటికీ ఈ నెల 6వ తారీఖు వరకు పొడిగిస్తున్నట్టు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో విద్యార్థులకు ఊరట లభించందని అన్నారు.





పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం :కొత్వాల

*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 2ప్రభాత వార్త:*



కేంద్ర ప్రభుత్వం 2025 26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, దీదిలీళీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.శనివారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కు కొత్వాల స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. సామాన్య ప్రజలకు నేరుగా లబ్ది చేకూరే ఎలాంటి పథకం లేదన్నారు. తెలంగాణాలో చేపట్టే పలు అభివృద్ధి పథకాలకు సాయం అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్ధనను కేంద్రం పెడచెవిన పెట్టిందన్నారు. ఏదేమైనా బడ్జెట్ లో చిల్లిగవ్వ ఇవ్వకుండా కేంద్రం తెలంగాణా ప్రజలను మోసం చేసిందన్నారు. రాష్ట్రం పట్ల, సామాన్యుల పట్ల కేంద్ర చూపిన వివక్షతో ప్రజలు ఆగ్రహంతో వున్నారని, కేంద్రానికి, తీరిశి కి తగిన బుద్ధి చెప్తారని కొత్వాల అన్నారు.

## సింగరేణిలో సుదర్శన్ రెడ్డి సేవలు మరువలేనివి



*రుద్రంపూర్, ఫిబ్రవరి 2ప్రభాత వార్త:*

సుదర్శన్ రెడ్డి సేవలు మరువలేనివని, ఆయన మరణం తీరని లోటని కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం ఏ రజాక్ అన్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ లో ఎలక్ట్రికల్ ఫోర్ ఫోర్ మెన్ గా, హెచ్ ఎం ఎస్ నాయకుడిగా సుపరిచితుడైన సూదిని సుదర్శన్ రెడ్డి(68) అనారోగ్యంతో చికిత్స పొందుతూ హైదరాబాదులోని ఒక ఆసుపత్రిలో మరణించారు. విషయం తెలుసుకున్న రజాక్ శనివారం సాయంత్రం విద్యానగర్ కాలనీలో ఇంటి వద్ద సుదర్శన్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.నాయకులు ఎస్కే గౌస్ ,విప్లవ రెడ్డి, పోశం శ్రీనివాస్, జల్లి కిరణ్, కలవల శ్రీనివాస్ , భరత్ ,మనోహర్ రెడ్డి, షరీఫ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీని పట్టుకున్న అధికారులు..

*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 2 , ప్రభాతవార్త:*



ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా చెక్ పోస్ట్ వెనుక నుండి అనగా రంగాపురం నాగారం మీదుగా రవాణా చేస్తున్న అక్రమ ఇసుక లారీని నాగారం గ్రామ శివారులో పాల్వంచ మండల రూరల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు హచ్చ నాయక్, పట్టణ ఆర్.ఐ, పట్టుకొని పాల్వంచ మండల తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు.

## నేడు ప్రజావాణి

*కొత్తగూడెం , ఫిబ్రవరి 2, ప్రభాత వార్త:*

సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వంబడ్జెట్ కార్పొరేటర్ బడ్జెట్ గా ఉంది



బోనకల్.ప్రభాతవార్త,

,సిపిఎం పార్టీ బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ఖమ్మం బస్టాండ్ సెంటర్లో దగ్ధం చేయటం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మొదటి డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు సిపిఎం సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు సిపిఎం మండల కార్యదర్శి కిలారి సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ని ప్రవేశపెట్టింది ఈ బడ్జెట్లో వ్యవసాయ రంగాన్ని ఉపాధి హామీ పథకాన్ని నీరుగారిచే విధంగా తక్కువ బడ్జెట్ ని కేటాయించడం జరిగింది అలాగే వ్యవసారంగాన్ని కూడా సరైన బడ్జెట్ కేటాయించలేదు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు అసంఘటిత కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో అందరిని సమీకరించి ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాస్ జొన్నలగడ్డ సునీత బంధం శ్రీనివాస్ మండల కమిటీ సభ్యులు గూగుల్ నరేష్ కొమ్మినేని నాగేశ్వరావు పిల్లలమర్రి అప్పారావ కూచిపూడి మురళి సిపిఎం నాయకులు ఏసు పోగు బాబు ఉప్పర్ల శీను సిఐటి మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు

## పాత రెజిమ్ కు ఉద్వాసన పలికే బడ్జెట్

బోనకల్. ప్రభాతవార్త,



,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పాత రెజిమ్ కు ఉద్వాసన పలికే విధంగా ఉందని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ అన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ కొత్త టాక్స్ స్లాబ్ విధానం ప్రకారం 12 లక్షల వరకు ఆదాయ పన్ను చెల్లించవలసిన అవసరం లేదని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించారు. కానీ పాత విధానంలో ఉన్న సేవింగ్స్ కు టాక్స్ మినహాయింపు లేకుండా చేశారు. స్టాండర్డ్ డిడక్షన్ కూడా పెంచలేదు. అదేవిధంగా విద్యా రంగానికి కేటాయించిన బడ్జెట్ మొండి చేయి చూపే విధంగా ఉంది. నూతన ఇన్కమ్ టాక్స్ విధానంలో కూడా సేవింగ్స్ కు అవకాశం ఇవ్వాలని, స్టాండర్డ్ డిడక్షన్ ను పెంచాలని కొఠారి కమిషన్ సూచనల ప్రకారం విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయించాలని , పాత రెజిమ్ కు ఉద్వాసన పలికే విధానాలను స్వస్తి పలకాలనే చర్యలను మానుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు, మండల అధ్యక్షులు చిన రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి.గోపాల్ రావు, మండల కోశాధికారి జల్లా కోటయ్య, మండల ఉపాధ్యక్షురాలు బి సౌభాగ్య లక్ష్మి, పి నరసింహారావు, కే సురేష్ ,ఎ. నాగేందర్,, ఎన్ .వెంకటేశ్వరరావు వి. రామారావు టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు కే లక్ష్మణరావు, నాగ మహేష్, బి నరసింహారావు తదితరులు ఉన్నారు

## వాసిరెడ్డి బృందం పరామర్శలు...

చింతకాని ఫిబ్రవరి 2 ప్రభాతవార్త...



.మండల పరిధిలోని సీతంపేట గ్రామనికి చెందిన టీడీపీ నాయకులు ఆళ్ల వెంకట్రావు ఇటీవల మరణించిన నేపథ్యంలో వారి కుటుంబాన్ని , గ్రామ టీడీపీ మాజీ అధ్యక్షులు మేడ త్రివేణ కుమార్ అనారోగ్యం పరిస్థితులు దృష్ట్యా వారి కుటుంబలను టిడిపి రాష్ట్ర నాయకులు మధుర నియోజకవర్గ ఇన్చార్జి వాసిరెడ్డి రామనాథం బృందం ఆదివారం పరామర్శించారు తెలుగుదేశం కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని ఆయన తెలిపారు పరామర్శించిన వారిలోమధిర మండలం అధ్యక్షులు పుల్లయ్య, హన్మంతు రావు, బిఆర్ఎస్ మండల నాయకులు ఆళ్ల పానకాల రావు పెద్దలు కాటమనేని పుల్లయ్య బయ్యాన వెంకయ్య ఆళ్ల మాధవరావు బయ్యాన రాము టీడీపీ యువజన నాయకులు కప్పల బాబు .. తదితరులు పాల్గొన్నారు..

## అపూర్వ స్నేహం.. ఆపదలో సాయం .

## స్నేహితుడి పిల్లల చదువుకు ఆర్థిక చేయూత.



ప్రభాతవార్త ముదిగొండ.

వారంతా ప్రాణ స్నేహితులు.. చిన్నప్పుడు కలిసి చదువుకున్నారు. పెద్దయ్యాక తమ మైత్రిని మరువలేదు తమ చెలిమికి గుర్తుగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. చిన్ననాటి స్నేహితులు ఎవరికైనా ఆపద వస్తే తామున్నామంటూ అండగా నిలుస్తున్నారు. వారు ఎవరో కాదు ముదిగొండ మండలంలోని బాణాపురం గ్రామానికి చెందిన 2002 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు. ఇటీవల తమ స్నేహితుడు మాదాసు నరేష్, మరణించాడు. తమ స్నేహితుడికి ఇద్దరు ఆడపిల్లలు ఉండడంతో ఆ పిల్లలకు ఏదో ఒకటి చేయాలని దృఢ సంకల్పంతో అనుకున్నదే తనవుగా స్నేహితులందరూ కలిసి తమ స్నేహితుల పిల్లలకు అండగా నిలవాలని అనుకున్నారు.ఇద్దరు పిల్లల కు నగదు ఇచ్చి చేతులు దులుపుకోకుండా పిల్లల చదువులకు తాము ఏ విధంగా ఉపయోగపడతామని ఆలోచన చేసి తన స్నేహితుడి పిల్లలు ఉన్నత చదువులు చదవాలని పిల్లలకు ఉపయోగపడే విధంగా ప్రధానమంత్రి సుకన్య యోజన పథకం కింద పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్ ఓపెన్ చేసి ఒక్కొక్కరి పేరు మీద 20 వేల గా మొత్తం 40 వేల రూపాయలు అకౌంట్ లో ఫిక్స్ చేయడం జరిగింది. కన్నవారినే పట్టించుకోని ఈ రోజుల్లో తమ స్నేహితుడు పిల్లల భవిష్యత్తును వారి చదువులను ఆలోచన చేసి నిజమైన స్నేహానికి అర్థం చెప్పారు. మృతుడు భార్య, కుటుంబ సభ్యులు వీరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫిరోజ్, ముదుసు రామకృష్ణ, చట్టు కిషోర్, వెంకటేశ్వర్లు, ముదుసు నరేష్ పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## బిపి, షుగర్ పేషంట్లకు బత్తినేని సేవలు ఓవరం



.బోనకల్: ప్రభాతవార్త,,

బిపి, షుగర్ పేషంట్లకు బత్తినేని ట్రస్ట్ వైద్యసేవలు ఓ వరమని ప్రముఖ షుగర్, జనరల్ వైద్యనిపుణులు టి పవన్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్, కంటి 53వ ప్రత్యేక క్యాంపు విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వైద్యులు టి పవన్ కుమార్ మాట్లాడుతూ.. బిపి, షుగర్ వ్యాధులులకు జీవనశైలి కారణంగా ఎక్కువగా ఉంటుందని, జీవన శైలిలో మార్పులు చేసుకుంటే ఈ రెండు వ్యాధులు నియంత్రించుకోవచ్చని తెలిపారు. బిపి, షుగర్ పేషంట్లు తప్పనిసరిగా నెలకు ఒక్కసారి వైద్యపరీక్షలు చేయించుకొని వైద్యులను సంప్రదించాలని కోరారు. షుగర్ పేషంట్లు జామకాయ, పుచ్చకాయ, ఆరెంజ్ లు యాపిల్, నేరడ్లు వండ్లు రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. చక్కెరలో నిండిన కాఫీ, టీలు కాకుండా హెర్బల్, గ్రీన్, లెమన్ టీ తీసుకోవాలని తెలిపారు. వేపుళ్లు, ఫ్రైలు, కార్బోహైడ్రేట్ ఫుడ్లను తగ్గించి గోధుమలు, ఆకుకూరలు, సలాడ్స్, సూప్స్, ఓట్స్, లో ఫ్యాట్ పెరుగు, గుడ్లు, హోల్ గ్రెయిన్ బ్రెడ్ల ఎక్కువగా తీసుకోవాలని కోరారు. ఈ క్యాంపులో 100 మందికి బిపి, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించి, ట్రస్ట్ సభ్యులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, క్యాంపు సహాయకులు, ఆర్ఎంపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావుల చేతుల మీదుగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్, బోళ్ల ప్రసాదరావు, టిడిపి నాయకులు గొల్లపల్లి కృష్ణారావు, క్యాంప్ సహాయకులు ఆకెన పవన్, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు

## బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం:

## మోడీ దిష్టిబొమ్మ దగ్ధం..



. చింతకాని ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాచ్చబంటి రాము పేర్కొన్నారు తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు జరగలేదని కావాలనే మోడీ తెలంగాణపై వివక్షత చూపుతున్నాడని సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం దగ్ధం చేశారుజ బడ్జెట్ కేటాయింపుల్లో తెలుగు రాష్ట్రాలకి అన్యాయం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీని రాబోయే ఎన్నికల్లో బొంద పెట్టాలని మండిపడ్డారు... దేశానికి అన్నం పెట్టే రైతులకు రైతు కూలీలకుమొండి చేయి చూపించిన ఈ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని తెలిపారు. దేశాన్ని అప్పులు పాలు చేస్తున్న నరేంద్ర మోడీ కి, తగిన బుద్ధి చెప్పాలన్నారు. మోడీ దిష్టిబొమ్మకు నిప్పంటిచ్చి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు, నన్నక కృష్ణమూర్తి, మండల నాయకులు దేశ బోయి న ఉపేందర్, లింగం కోటేశ్వరరావు, మద్దిని బసవయ్య, గడ్డం. కోటేశ్వరరావు, షేక్ హిమం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## వరమ్మ కుటుంబాన్ని పరామర్శించిన డిప్యూటీ సీఎం భట్టి

బోనకల్: ప్రభాతవార్త,,

మండల కేంద్రం లో ఇటీవల ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో మృతి చెందిన వ్యవసాయ కూలీ యార్లగడ్డ వరమ్మ కుటుంబాన్ని పరామర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదివారం పరామర్శించారు. ముందుగా మృతురాలి చిత్రపటం వద్ద పుష్పగుచ్చాలు వేసి నివాళులు అర్పించారు. ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాద సంఘటనకు సంబంధించి క్షతగాత్రులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత రావినూతలలో యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్యా భద్రు నాయక్ సోదరి వివాహ కార్యక్రమంలో భట్టి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, నాయకులు వేమిరెడ్డి



శ్రీనివాస రెడ్డి, చెబ్రోలు వేంకటేశ్వర్లు, బీపీ నాయక్, గుగులోత్ రమేష్, మరిదు శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం

### -క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గ్రామమైన దబ్బనూతలలో మండల స్థాయి క్రికెట్ ప్రీమియర్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. దబ్బనూతుల గ్రామంలో క్రీడాకారులు, యువత సమన్వయంతో మండల స్థాయి క్రికెట్ ప్రీమియర్ టోర్నమెంట్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ... క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, దేహదారుఢ్యాన్ని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, యువత క్రీడలతో పాటు విద్యలో కూడా రాణించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బ్యాటింగ్ చేసి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిని




రూ.30,116లు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అందజేయనున్నట్లు, రెండవ బహుమతిని రూ.20,116లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తరుపున గెలుపొందిన టీమ్‌కు అందజేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ ఛైర్మన్ తెల్లం సీతమ్మ, యటపాక జడ్పీటీసీ ఉబ్బ సుస్మిత, నాయకులు లంకా శ్రీనివాసరావు, అన్నెం సత్యాలు, పలువురు నాయకులు, టోర్నమెంట్ నిర్వహకులు తోట రమేష్, పిసోడి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

### -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :



తేదీ 03 ఫిబ్రవరి 25 సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## ఫోటో గ్రాఫర్‌లు ఐడీ కార్డును పొందాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల ఫోటో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సమావేశం ములకపాడు గ్రామంలో ఆదివారం జరిగింది. జిల్లా అధ్యక్షుడు పుట్ట శ్రీరామ్మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు మహేంద్రనాథ్ మాట్లాడుతూ ... మండలంలోని ఫోటోగ్రాఫర్‌లు అందరూ సంఘం ఇచ్చిన ఐడీ కార్డును పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఐడీ కార్డు లేకుండా ప్రోగ్రాం చేస్తే జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు. ఐడీ కార్డు పొందిన ఫోటోగ్రాఫర్‌కు ఏదైనా రిస్క్ జరిగితే బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా ఇవ్వడానికి రాష్ట్ర అసోసియేషన్ ప్రవేశపెట్టిన కుటుంబభరోసా పథకం వర్తిస్తుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రవి, శ్యామల రవివర్మ, కణితి రాజు, పవన్, పిలకా నాగేశ్వరరెడ్డి, శ్రీను, జంపన్న, రమేష్, సాయి, అనిల్, బాబి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గర్ల్స్ హైస్కూల్లో మెరిట్ విద్యార్థినిలకు నగదు బహుమతి

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం సూపర్ బజార్ సెంటర్ నందు బాలికల ఉన్నత పాఠశాల లో మెరిట్ విద్యార్థినిలకు రూ.1000ల నగదు బహుమతిని స్కూల్‌డే సందర్భంగా పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో పాఠశాల హెచ్.ఎం తోటమళ్ళ రమ అందజేశారు. మెరిట్ విద్యార్థినులలో అందునా కుమారి,హాసిని, తదితరులు ఉన్నారు.



## జర్నలిస్టుల సంక్షేమం కోసం సమన్వయంతో పోరాడుదాం

### -పట్టణ ప్రెస్ క్లబ్ ల అధ్యక్ష, కార్యదర్శులు

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణ ప్రెస్ క్లబ్ ల అధ్యక్ష, కార్యదర్శుల సంయుక్త సమావేశం పాత్రికేయులు తోటమల్ల బాలయోగి అధ్యక్షతన భద్రాచలం పట్టణంలోని అన్నమయ్య హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో భద్రాచలం పట్టణంలో ఉన్న 11 ప్రెస్ క్లబ్‌ల అధ్యక్ష,కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ .. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూము, ఇందిరమ్మ ఇళ్ల పథకం, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులో రాయితీ, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ప్రైవేట్ ఆసుపత్రిలో ఫీజుల్లో రాయితీ, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థల సేకరణ తదితర అంశాలపై చర్చించారు. అందరూ ఏకతాటిపై నిలిస్తే జర్నలిస్టుల సంక్షేమం సాధ్యమవుతుందని ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఈ అంశాలపై మళ్ళీ వచ్చే ఆదివారం సమావేశం అవుదామని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బీవీ రమణారెడ్డి, కర్ర అనిల్ రెడ్డి, కుప్పాల నాగరాజు, సోముల మురళి, సోమరౌతు శ్రీనివాసరావు, పోకల శ్రీనివాస్, మొబగాపు ఆనంద్ కుమార్, , రెడిన్ రమేష్, పిల్లి రాజు, ఈశ్వర్, పూనెం ప్రదీప్ కుమార్, తామరపల్లి ఆనంద్, కృష్ణ ప్రసాద్, అన్వేష్ రెడ్డి, రవి, నాయుడు, రామారావు, వర్ధన్, ఎం. రామాచారి, గుమ్ములూరి శ్రీనివాసరావు, రేపాక రామారావు, రావడి రంజిత్ ఆనంద్, పులిపాటి రవీందర్, గుమ్మడపు దుర్గా ప్రసాద్, గూడూరు అనీల్, సాయి కౌసిక్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## రేపు 18 అడుగుల శ్రీఅభయాంజనేయ స్వామి వారి విగ్రహావిష్కరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో హెడ్‌లాక్స్ వద్ద నిర్మించిన శ్రీఅభయాంజనేయస్వామి వారి విగ్రహావిష్కరణ బుధవారం జరగనుంది. భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు చేతులమీదుగా ఈ విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. దుమ్ముగూడెం గ్రామానికి చెందిన బైరెడ్డి అప్పలస్వామి వారి జ్ఞాపకార్థం, వారి మనవడు ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్న దేవీశ్రీ జ్యుయలరీ యజమాని బైరెడ్డి గౌతమ్‌సింహా వారి కుటుంబసభ్యులు ఇచ్చిన ఆర్థిక సహాయంతో శ్రీఅభయాంజనేయస్వామి వారి విగ్రహాన్ని నిర్మించారు. దుమ్ముగూడెం గ్రామ ప్రవేశం హెడ్‌లాక్స్ సమీపంలోని 18 అడుగుల శ్రీఅభయాంజనేయ స్వామి వారి విగ్రహాన్ని నిర్మించారు. ఈ విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ప్రారంభించి పూజలు నిర్వహించనున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ విగ్రహావిష్కరణకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని ఆహ్వాన కమిటీ సభ్యులు కోరారు.

## అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించుకుందాం -టీపీటీఎఫ్

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :




ఈనెల 27 న జరగబోవు శాసనమండలి ఎన్నికలలో టి పి టి ఎఫ్ బలపరుస్తున్న టి ఎస్ యు టి ఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులుగా మరొక మారు గెలిపించుకుందామని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) పూర్వ రాష్ట్ర కార్యదర్శి, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు బెండ బోయిన మురళీకృష్ణ ఉపాధ్యాయులను కోరారు. స్థానిక టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ.... విద్యా రంగ, ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యల పట్ల, వాటి పరిష్కారం పట్ల స్పష్టమైన అవగాహన , సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన ఫెడరేషన్ సంఘాల అభ్యర్థిని ఆదరించి ఉపాధ్యాయులు తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును అలుగుబెల్లి నర్సిరెడ్డికి వేసి మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలుగుబెల్లి నర్సిరెడ్డి 2019 నుండి శాసనమండలిలో ఉపాధ్యాయ, అధ్యాపకుల గొంతుకగా నిరంతరం పనిచేశారని, శాసన మండలి జరిగిన అన్ని రోజులు సభకు హాజరు కావడంతో పాటు వాయిదా తీర్మానాలు, ప్రశ్నోత్తరాలు, పిటిషన్లు, ప్రత్యేక ప్రస్తావనల ద్వారా అనేక సమస్యలను ప్రభుత్వానికి నివేదించి పరిష్కారం కోసం పట్టుదలతో కృషి చేశారని, శాస్త్రీయ దృక్పథం, నిజాయితీ, నిబద్ధత, అవగాహన కలిగి విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం శ్రమించారని అన్నారు. నాయకులు సోడే విజయ్ కుమార్, ఏ.వెంకటేశ్వర్లు, ఎం.సత్యనారాయణ, ఎస్.ఎన్.వి.ఆర్.రాజా శ్రీనివాస్, కే.శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోలాహలం గా రామయ్య నిత్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:



భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం లో ఆదివారం స్వామి వారి నిత్య కళ్యాణం జరిగింది. ఆలయ అర్చకులు ముందుగా ఆలయ తలుపులు తెరిచి స్వామీవారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవాకాలం, నిత్య బలిహరణ తదితర పూజాది కార్యక్రమాలు యధా విధిగా నిర్వహించారు. అనంతరం బేడా మండపం లో కొలువుతీరిన లక్ష్మణ సమేత శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఉత్సవమూర్తులకి లకు నిత్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లోఅధిక సంఖ్య లో దంపతులు పాల్గొని స్వామివారి నిత్య కళ్యాణం జరిపించుకున్నారుతదుపరి మూల విరాట్ ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణం చేయించుకున్న భక్తులకు వైదిక పెద్దలు శేష వస్త్రాలను కళ్యాణం లడ్డూలను ప్రసాదాలను అందజేశారు. ఆదివారం కావటం తో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## కలికితురాయి కవిత సంపుటి ఆవిష్కరణ

ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:
ప్రముఖ రచయిత గరుడ పల్లి శోభనాద్రి రచించిన కలికితురాయి కవిత సంపుటి ఆదివారం ఖమ్మంలో ఆవిష్కరించారు జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఈ పుస్తక ఆవిష్కరణ నామ రామా రావు గావించారు. ఈ సభకు పగిడిపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.ప్రత్యేక అతిథినామా రామారావు ,మువ్వ శ్రీనివాసరావు,యలమందల జగదీష్ గౌరవ అతిథులు ఉరిమళ్ళ సునంద, యనగందుల దేవ య్య, సుభాషిణి తోట,కటుకోజ్వల రమేష్ ,రావమల్ల ఉపేందర్ ,బుక్కా సత్యనారాయణ, తాళ్లూరి రాధ, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న భూత కాలం నాటిక

ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త
భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం నిర్వహణలో భాగంగా ఆదివారం రాత్రి ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రముఖ నాటక రచయిత మాడభూషి దివాకర్ బాబు రచన చేసిన ప్రముఖ రంగ స్థలం నటులు దర్శకులు వెంకట్ గోవాడ దర్శకత్వం వహించిన భూతకాలం నాటకం ప్రజలను ప్రేక్షకులను ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు స్థానిక కళాకారులు సినీ అభ్యుదయ గీతాలు పద్యా లు



ఆలపించారు ఈ కార్యక్రమానికి నెల నెలా... వెన్నెల నిర్వాహకులు అన్నా బత్తుల సుబ్రహ్మణ్య కుమార్ మోటమర్రి జగన్మోహన్రావు డాక్టర్ నాగబత్తిని రవి డాక్టర్ వేల్పుల విజేత నామ లక్ష్మీనారాయణ యాంకర్ రవీందర్ వేముల కొండలరావు జాబిశెట్టి పాపారావు పొన్నం వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## కథ ఆలోచనలను అంకురార్పిస్తుంది

### అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంట చక్రపాణి

ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త
కథ ఆలోచనలను అంకురార్పిస్తుందని అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంట చక్రపాణి అన్నారు. ఖమ్మం ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కథానిలయం 28వ వార్షికోత్సవం ఈస్థటిక్స్ సంయుక్త నిర్వహణలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వందల సంవత్సరాల మూలల్లోకి వెళ్లిన సాహిత్యాన్ని కథానిలయం అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కోస్తా ప్రాంతం నుంచి మొదట కథలు వెలువడ్డాయని తదుపరి రాయలసీమ తెలంగాణ నుంచి కథలు వచ్చాయని ఆయన వివరించారు ఎక్కడైతే అస్తిత్వ ఆవేదన ఆక్రందన ఉంటుందో అక్కడి నుంచి కథలు వస్తాయని ఆయన వివరించారు. సామాజిక ప్రయోజనం రచయితల పైన ఉంటుందన్నారు ప్రాంతాల అస్తిత్వం పై కథలొస్తాయని వాటిని సామాజిక లోతుల నుంచి చూడాలన్నారు. ప్రపంచం లోని తెలుగువారు ఎక్కడ ఉంటే అక్కడికి కథా నిలయం చేరుతుందని చెప్పారు .డిజిటల్ గా మార్చి అందుబాటులో ఉంచడాన్ని ఆయన అభినందించారు .తెలుగు ప్రజల చరిత్ర వర్తమానంలో కథానిలయం వంతెనగా ఉపయోగపడాలన్నారు. కథ పరిణామం అర్థం చేసుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు తమ వెబ్ లింకును తమ కళాశాలకు అందించాలని కోరారు. ప్రముఖ కవి విద్యావేత్త రవి మారుతి మాట్లాడుతూ సాహిత్య వాతావరణం బహుముక రూపంలో ఖమ్మంలో సంతరించిందని వివరించారు. పాతతరం హీరాలాల్ మోరియా లాంటి రచయితలు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు భిన్న కథలు విభిన్న రీతులు అనే అంశంపై కాళోజీ అవార్డు గ్రహీత సీతారాం వివరించారు అనంతరం నిమ్మగడ్డ శేషగిరిరావు దాసరి అమరేంద్ర రచించిన పుస్తకాన్ని సంగిశెట్టి శ్రీనివాస్ ఆవిష్కరించారు. వంశీకృష్ణ రచించిన గోధుమ రంగు ఊహ కథల పుస్తకాన్ని గంట చక్రపాణి ఆవిష్కరించారు తోట సుభాషిని పుస్తకం సమీక్షించారు. తెలుగు కథలు తదితర అంశాలపై రచయితలు ప్రసేన్ సంగిశెట్టి శ్రీనివాస్ దేవికి తిరునగరి కాశీపట్నం సుబ్బారావు వివి మూర్తి అశోక్ కుమార్ తదితరులు చర్చలు జరిపారు. ఈ సభకు దాసరి అమరేంద్ర అధ్యక్షత వహించగా దాసరి రామచంద్రరావు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

### జిల్లా వ్యాప్తంగా 89 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:
ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుండి 19 వరకు మూడు స్పెల్స్ పరీక్షలు నిర్వహించబడతాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు ఒక ప్రకటనలో తెలిపారు రోజుకు రెండు సెషన్లుగా, ఉదయం 9:00 నుంచి 12:00 గంటల వరకు, మధ్యాహ్నం 2:00 నుంచి 5:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయి. స్పెల్ + ఫిబ్రవరి 3 నుండి 6 వరకు, స్పెల్ ++ ఫిబ్రవరి 7 నుండి 10 వరకు, స్పెల్ +++ ఫిబ్రవరి 11 నుండి 19 వరకు నిర్వహించబడతాయి. ఈ పరీక్షలకు మొత్తం 17,457 మంది విద్యార్థులు హాజరవుతుండగా, వారిలో + సంవత్సరం వొకేషనల్ విద్యార్థులు 2,204 మంది, 11 సంవత్సరం వొకేషనల్ విద్యార్థులు 2,245 మంది ++ సంవత్సరం జనరల్ విద్యార్థులు 13,008 (ఎంపీసీ 13008, బైపిసి2619) మంది ఉన్నారని,జిల్లా వ్యాప్తంగా 89 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి స్పెల్లో 35 కాలేజీలలో పరీక్షలు నిర్వహించబడతాయి. ప్రాక్టికల్ పరీక్షలతో పాటు థియరీ పరీక్షలు కూడా సీసీ కెమెరాల నిఘాలో నిర్వహించబడతాయని, అలాగే విద్యార్థులు ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని డీఐఈవో కె. రవిబాబు తెలిపారు.ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం హై పవర్ కమిటీ, జిల్లా పరీక్షా కమిటీ మరియు రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములను నియమించారు.హై పవర్ కమిటీ:ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ అర్జెంటు (తెలంగాణ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్), జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వి. విజయ కుమారి, ప్రిన్సిపాల్, సభ్యులుగా ఉన్నారు.జిల్లా పరీక్షా కమిటీ:ఈ కమిటీలో ఈ కమిటీలో కన్వీనర్గా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి. రవిబాబు వ్యవహరిస్తుండగా శ్రీనివాసరావు (ప్రిన్సిపాల్, కల్లూరు, సింహాచలం (ప్రిన్సిపాల్, ఏన్కూరు), వీరభద్రరావు సూర్యప్రకాశరావు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీలు పరీక్షల పారదర్శకతను కాపాడేందుకు, హాజరును పర్యవేక్షించేందుకు, మరియు నిబంధనలు పాటించడాన్ని నిర్ధారించేందుకు పని చేస్తాయని తెలిపారు.

# చిచ్చు రేపిన " డీ " ట్యాక్స్

### సత్తుపల్లిలో రాజకీయ రణరంగం
### అప్రమత్తమైన పోలీసులు
### శాంతి భద్రతల నివారణకు అరెస్టులు
### ఈ ఎపిసోడ్ లో ఇంతకీ మునిగేది ఎవరు

సత్తుపల్లి ఫిబ్రవరి 2 ప్రభాత వార్త
మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మున్సిపల్ పాలకవర్గం ముగిసిన సందర్భంగా స్థానిక మాధురి ఫంక్షన్ హాల్లో శుక్రవారం పాలకవర్గ సభ్యులను సన్మానించటానికి వచ్చిన కార్యక్రమంలో చేసిన డీ ట్యాక్స్ వసూలు ఆరోపణ సత్తుపల్లిలో రాజకీయం చిచ్చు రాజుకుంది. దీనికి ప్రతిగా కాంగ్రెస్ పార్టీ వారు ఆదివారం విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పై ఎవరు దొంగలో పట్టణంలోని బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తేల్చుకుందాం రండి అని ప్రతి సవాల్ విసరటంతో డీ ట్యాక్స్ వివాదం పెద్ద దుమారం లేపినట్లైయింది. సత్తుపల్లిలో ఏ పని కావాలన్నా ముందు డీ ట్యాక్స్ ( దయా ట్యాక్స్ ) చెల్లిస్తేనే పనులు అవుతున్నాయని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆరోపించటాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక తమ ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు నీతిమంతమైన ప్రజా రంజక పాలన అందిస్తుంటే అధికారం లేకపోయేసరికి మతిభ్రమించి మాట్లాడుతున్నారని ప్రతి విమర్శ చేశారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చుట్టూ ఉన్న క్వారీ క్రికెట్ బెట్టింగ్లు, పేకాట, కోడిపందాలు, లాంటివి విచ్చలవిడిగా చేసి కోట్ల రూపాయలు సంపాదించారని వీరు ఆగడాలని ప్రజలు భరించలేక సాధారణ ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పారని అధికారం లేకపోయేసరికి ప్రజల కోసం పనిచేసే ఎమ్మెల్యే దంపతులపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. అప్రమత్తమై అరెస్టులు చేసిన పోలీసులు : ఎమ్మెల్సీ ఎన్నికల కోడు అమల్లో ఉండగా ఇరు పార్టీల వారు నువ్వు దొంగ అంటే నువ్వు దొంగ అంటూ ఒకరిపై ఒకరు సవాలు ఇసురుకుంటుంటే శాంతి భద్రతలకు భంగం కలిగే ప్రమాదం ఉందని ముందు జాగ్రత్తగా పోలీసులు అప్రమత్తమై ఆదివారం ఉదయం కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీలకు చెందిన ముఖ్యులను అరెస్టు చేశారు. తొలిత బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి వీరవనేని బాబి ఎస్కె రఫీ మల్లూరు అంకంరాజు అద్దంకి అనీలు పాలా వెంకట్ రెడ్డి అద్దంకి అనిలు రఘు కాల్నేని వెంకటేశ్వరరావు తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్కు తీసుకువచ్చారు. కాంగ్రెస్ తీరుపై అక్రమ అరెస్టులపై బిఆర్ఎస్ నేతలు స్టేషన్లో నినాదాలు చేయటంతో వారిని ఇక్కడి నుంచి ఎంసూర్ పోలీస్ స్టేషన్కు తరలించారు. అనంతరం అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మండల పట్టణ పార్టీ అధ్యక్షులు శివ వేణు గాదే చెన్నారావు చలసాని సాంబశివరావు బండి గురునాథరెడ్డి తోట సుజల రాణి గణేష్ చల్లగుండ్ల నరసింహారావు దూదిపాల రాంబాబు కంటే నాగలక్ష్మి కమల్ పాషా తదితరులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తీసుకువచ్చారు. ఎమ్మెల్యే దంపతులపై ఆరోపణలు చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను అరెస్ట్ చేయాలని బిఆర్ఎస్ డౌన్ డౌన్ సీఎం రేవంత్ రెడ్డి జిందాబాద్ దయానంద్ జిందాబాద్ అంటూ కాంగ్రెస్ నాయకులు స్టేషన్లో నినాదాలు చేశారు. నిరూపించండి రాజీనామా చేస్తాం డాక్టర్ మట్టా : ఎస్ ట్యాక్స్, ఎం ట్యాక్స్ ,హెచ్ ట్యాక్స్, మూడు ట్యాక్స్ లు వసూలు చేసింది వారు తిరిగి మాపై డీ ట్యాక్స్ వసూలు చేశారంటూ బురద చల్లుతున్నారని దీన్ని నిరూపిస్తే ఇప్పటికైనా మా పదవులు కి రాజీనామా చేయడానికి సిద్ధమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు సవాల్ విసిరారు. తమ పార్టీ వారిని అరెస్ట్ చేసి పోలీస్ పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారని సమాచారం తెలియడంతో ఆదివారం ఉదయం పోలీస్ స్టేషన్ కు వెళ్లి వారిని పరామర్శించి పై విధంగా అన్నారు. ప్రశాంతమైన ఈ ఏరియాలో అల్లర్లకు తావు లేదని ఎవర్ని అరెస్టులు చేయాల్సిన అవసరం లేదని సీఐటీ కిరణతో డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు.

## 60 డివిజన్ల జవాన్లకి సానిటరీ సూపర్వైజర్లకి ట్రేడ్ లైసెన్స్ పుస్తకాలు పంపిణి

ఖమ్మం కార్పొరేషన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయడం కోసం పుస్తకాలు, ఎవరైతే ట్రేడ్ లైసెన్స్ కట్టని వారికోసం నోటీస్ జారీ చేయడానికి నోటీస్ పుస్తకాలు 60 డివిజన్లోని జవాన్లకు అసిస్టెంట్ కమిషనర్ గారు ఈరోజు ఉదయం అందజేయడం జరిగినది. ఎవరైతే షాపులు వారు ట్రే లైసెన్స్ తీసుకొని రెన్యువల్ చేయకుండా ఉంటారో వారు తక్షణమే రెన్యువల్ చేసుకోవాలని ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా రెన్యువల్ చేసుకోకుండా ఉన్న షాపుల వారికి రెండు రెట్ల జరిమిన విధించడం జరుగుతుందని తెలిపారు.

# గొల్ల కురుమలు అన్ని రంగాలలో ముందుండాలి

## జీఎంపీఎస్ 2025 డైరీ ఆవిష్కరణ.

తొర్రూరు,ఫిబ్రవరి02,ప్రభాతవార్త,



రాజకీయ ఆర్థిక రంగాలతో పాటు అన్ని రంగాలలో గొల్ల కురుమలు ముందుండాలని పశు వైద్య,పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు భూసాని వెంకన్న,గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ లు అన్నారు.ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని జీఎంపీఎస్ కార్యాలయంలో 2025 జీఎంపీఎస్ నూతన డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్ల కురుమలు ఐక్యత లోపం వల్లనే రాజకీయ రంగంతో పాటు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గొల్ల కురుమలు ఐక్యతగా సమిష్టి కృషి చేయాలని అన్నారు.గొల్ల కురుమ యువత ఇప్పటికైనా స్పందించి ఐక్యతతో ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో వల్లపు అశోక్,జీఎంపీఎస్ నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, సర్వి నాగరాజు,భూసాని యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగాలి

తొర్రూరు,ఫిబ్రవరి02,ప్రభాతవార్త,



ప్రజా సేవే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు,తొర్రూరు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్‌ల జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి కేక్ కట్ చేసి శాలువలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం సేవలందించే నాయకులకు గుర్తింపు తానంతట అదే వస్తుందని,ప్రజల్లో ఉండే కాంగ్రెస్ నాయకులకు రాబోయే రోజుల్లో మంచి స్థానం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,పాలకుర్తి కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,కొడకండ్ల మండల అధ్యక్షుడు సురేష్ నాయక్,ఎంఎంసి డైరెక్టర్ అచ్చిరెడ్డి,తొర్రూరు పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి,ధర్మారపు మహేందర్,దొంగరి శంకర్,గంజి ప్రసాద్ రెడ్డి,వెంకన్న యాదవ్,భాస్కర్ రెడ్డి,వెన్నెం సోమిరెడ్డి,కిషన్ యాదవ్,వెంకట్ రెడ్డి,ఇమ్మడి శ్రీనివాస్,రామ్మోహన్ రెడ్డి,ముద్దసాని సురేష్,వినోద్ కుమార్,గిరిధర్,కుమార్ యాదవ్,వెలుగు మహేశ్వరి,చిదిరాల రవి,అనిత,సహదేవ్,బుచ్చి రాములు,రమేష్ నాయక్,మేఘ్య నాయక్,వెంకన్న,మహంకాళి సురేందర్, వెంకన్న ,యాకయ్య,వెంకట సాయిలు,సతీష్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై చలో హైదరాబాద్

## కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని

నర్సింహులపేట,ప్రభాతవార్త

ఆ సంఘ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ దంతాలపల్లి ఎస్డిఎల్సి కార్యదర్శి చిర్ర యాకయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా.. ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదని,ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.ఫిబ్రవరి 20న రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ కు ప్రతి ఒక్కరూ తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాకన్న,లక్ష్మి, సుగుణమ్మ,సాయి,రమేష్,మల్లమ్మ,అమ్మి తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ అక్షరాస్యతను సాధించాలి

## మండల విద్యాధికారి రామ్మోహన్ రావు

ప్రభాతవార్త,నర్సింహులపేట,...:



ప్రతి ఒక్కరూ అక్షరాస్యతను సాధించాలని నర్సింహులపేట మండల విద్యాధికారి రామ్మోహన్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో బడి బయట పిల్లల గుర్తింపు సర్వేను స్థానిక సీఆర్పీలతో కలిసి నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల ప్రకారం జనవరి 11 నుండి 31 వరకు సీఆర్పీలచే బడి బయట పిల్లల గుర్తింపు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ సర్వేలో గుర్తించిన విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.దూర విద్య ద్వారా పదవ తరగతిలో అడ్మిన్ అయ్యే విధంగా తల్లిదండ్రులకు చెప్పి విద్య యొక్క ఆవశ్యకతను వివరించి విద్యార్థి చదువుని కొనసాగించాలని కోరారు.6 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలందరూ బడిలో విద్యాభ్యాసం పూర్తి చేయాలని 14 సంవత్సరాల లోపు విద్యాభ్యాసం మధ్యలో ఆపినట్లైతే వారిని దూర విద్య ద్వారా పదవ తరగతి మరియు ఇంటర్లో లో అడ్మిన్ అయ్యేవిధంగా జరుగుతుందన్నారు. సిఆర్పిలు శేషు కుమార్, వీరన్న, రవి,నాగేశ్వరరావు, నరహరి,ఏకాంబరం తదితరులు ఉన్నారు.

# కార్పోరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూరే బడ్జెట్

గార్ల, ఫిబ్రవరి02 ప్రభాతవార్త:




పార్లమెంటులో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్ పూర్తిగా కార్పోరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూరే విధంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ విమర్శించారు. పార్టీ రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై అసంతృప్తిని వ్యక్తం చేస్తు ఆదివారం స్థానిక నెహ్రూసెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. పేదలకడుపు కొట్టి పెద్దలకు దోచిపెట్టే విధంగా ఉందని పేద,మధ్యతరగతికి ఏమాత్రం ప్రయోజనంగా లేదన్నారు. రాష్ట్రంలో 8మంది ఎంపిలు, ఇద్దరు కేంద్రమంత్రులున్నా రాష్ట్రానికి రావాల్సిన వాటా కేటాయింపు చేయడంలో పూర్తిగా విఫలమైనారని మండి పడ్డారు. రాష్ట్రవిభజన చట్టంలో పెర్కొన్న బయ్యారం ఉక్కు కర్మాగారం, సాగునీటి ప్రాజెక్టుల జాతీయహోదా, ఐటిఆర్ పునరుద్దరణ తదితర అంశాలపై బడ్జెట్‌లో కేటాయింపు జీరోఅని విమర్శించారు. అన్నివర్గాల ప్రజలకు ప్రయోజనంచేకూరే విధంగా బడ్జెట్ కేటాయింపులు పునఃరుద్దించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు అంబటి వీరస్వామి, షేక్ మౌలానా, గుండేటి వీరభద్రం, వి.వీరభద్రం, నాగేశ్వరరావు, ప్రవీణ్, రాంబాబు, కోటయ్య, బాషా, సాయి, రాజేష్, వెంకన్న, ఎల్లయ్య, రాము, నవీన్, శ్యామ్, తదితరులున్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి మరోసారి తీరని అన్యాయం

గార్ల, ఫిబ్రవరి02 ప్రభాతవార్త:



కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపు ఇవ్వక తెలంగాణ రాష్ట్రంకు మరోసారి అన్యాయం చేశారని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ఆరోపిస్తు మండిపట్టారు. రాష్ట్రానికి ఐఐఎం, ఐఐటి, సైనిక్ పాఠశాలలు, కేంద్రవిద్యాసంస్థలు కేటాయింపులో నిర్లక్ష్యం వహించారన్నారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బిజెపి ఎంపిలు ఉండి రాష్ట్రానికి బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులలో కేంద్రంపై ఒత్తిడి తేవడంలో పూర్తిగా విఫలమైనారని విమర్శించారు. అంకెలతో ఆదాయపన్ను మధ్యతరగతికి మినహాయింపులో పెద్ద ఊరటని బిజెపి చేస్తున్న ప్రచారం అవాస్తవమన్నారు. తెలంగాణ విభజన హామీలను కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ప్రాజెక్టులు స్థాపన నిరుద్యోగులకు ఉపాధి ఊరట ఉండేదని అలాంటిది యువతకు దూరం చేసిందని, కాజీపేట కోచ్‌ఫ్యాక్టరి ముందడుగు వేయడంలో అవసరమైన నిధులను కేటాయించలేదని, మణుగూరు నుండి రామగుండం రైల్వేలైన్ గూర్చి పట్టింపులేదని, ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఓట్ల, సీట్ల కోసమే కరివేపాకులా వినియోగించుకొని దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తుమండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

# మత్తు పదార్థాలు,రోడ్డు ప్రమాదాలపై అవగాహన



ఇనుగుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 2

మండలంలోని చిన్ననాగారం గ్రామంలోని ముత్యాలమ్మ గుడి ఆవరణలో స్థానిక ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్, గుట్కా,గంజాయి తదితర వాటిపై ఆదివారం అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైకు నడిపేవారు కచ్చితంగా హెల్మెట్ కారు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని విజ్ఞప్తి చేశారు ఈ మధ్య కాలంలో మొబైల్ ఫోన్లకు మెసేజ్ లు పంపి మన అకౌంట్లో ఉన్న డబ్బులను తస్కరిస్తున్నారని ఈ మధ్యనే మేచరాజు పల్లిలో 2.50 లక్షలు సైబర్ క్రైమ్ చేశారని ఎవరు ఫోన్ చేసినా ఓటీపీలు చెప్పవద్దని ఎలాంటి లావాదేవీలైన బ్యాంకు వద్దకు వెళ్లి సరి చేసుకోవాలని అలాగే యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా వారిపై నిఘా ఉంచాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే భార్య పాలేరు పై దాడి

## చేయి చేసుకోవడంతో పురుగుమందు సేవించిన పాలేరు

చిన్నగూడురు ప్రభాతవార్త



మండలంలో ఓ మాజీ ఎమ్మెల్యే భార్య పాలేరు పై చేయి చేసుకోగా గడ్డి మందు సేవించిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది వివరాలలోకి వెళితే బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ వద్ద గత కొన్ని సంవత్సరాలుగా పాలేరు పనిచేస్తున్న మంచ్యా తండాకు చెందిన ధర్మసోత్ యాకూబ్ రెండు రోజులుగా అనారోగ్యంతో పనికి వెళ్లడం లేదు అని దీంతో మాజీ ఎమ్మెల్యే భార్య మా ఇంటికి వచ్చి కోపంతో నా మీద చేయి చేసుకుంది దీనితో మనస్తాపం చెంది పురుగుల మందు సేవించానీ అని తెలియజేశాడు దీంతో మనస్తాపం చెంది యాకూబ్ పురుగుల మందు తాగడంతో ఇంటిదగ్గర ఎవరూ లేకపోవడంతో తండావాసులు అతనిని మహబూబాబాద్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది ప్రస్తుతం యాకూబ్ చికిత్స పొందుతున్నాడు.

# రుణమాఫీ పై మేనేజర్ కు వినతి

ఇనుగుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 2

మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులోనే ఎక్కువ మంది రుణమాఫీ కానీ రైతులు ఉన్నారని ఐ ఓ బి బ్యాంకు చీఫ్ మేనేజర్ సంతోష్,సీనియర్ మేనేజర్ వేణుగోపాల్,మేనేజర్ రమేష్ కు బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఆదివారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐఓబి బ్యాంకు టెక్నికల్ సమస్యనా లేక ప్రభుత్వ నిర్లక్ష్యమా తెలియకుండా ఉందని రుణమాఫీకి అర్హత ఉండి రుణమాఫీ కాక తీవ్ర మనస్తాపానికి అన్నదాతలు గురవుతూ చాలా ఆవేదన చెందుతున్నారని ఈ పరిస్థితిని రైతుల ఆవేదనను అర్థం చేసుకొని త్వరితగతిన రైతులకు రుణమాఫీ చేసే విధంగా రైతులకు సహకరించగలరని ఇనుగుర్తి రైతులందరికి ఋణమాఫీ అయ్యేంతవరకూ రైతుల పక్షా నపార్టీ అండగా ఉంటూ రుణమాఫీ అయ్యేవరకూ పోరాటం చేస్తామని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పీఏసియస్ ఛైర్మన్ దీకొండ వెంకన్న,బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమళ్ళ చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి గండు నాగన్న,మాజీ సర్పంచ్ లు దార్ల రామ్మూర్తి,జాటోత్ హరిచంద్,మాజీ ఎంపీటీసీ లు పింగిలి శ్రీను,మాలోత్ మంగ్యానాయక్,గుండ్రపెల్లి దేవేందర్,కురెల్లి నాగరాజు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు



## మృత కుటుంబాలకు మాజీ ఎంపిపి పరామర్శ

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని గారేపెల్లిలోగల సర్దార్ పాన్ షాప్ వారి సోదరుడు సబ్దర్ శనివారం రాత్రి గుండె పోటుతో మరణించారు. కాగా కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి సబ్దర్ పార్థివ దేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. క్లిష్ట సమయంలో మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని సర్దార్ తో అన్నారు.అలాగే శ్రీపాదకాలనీలో నివాసం ఉంటున్న పురోహితుడు కృష్ణమోహన్ తండ్రి సత్యనారాయణ వృద్ధాప్య అనారోగ్య కారణాలతో శనివారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకొని కాటారం మాజీ ఎంపీపీ సమ్మయ్య వారి ఇంటికి వెళ్లి కృష్ణ మోహన్ తండ్రి పార్థివ దేహంకి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. పరామర్శలో గద్దె సమ్మిరెడ్డి, మహమ్మద్ అజిద్, ఆత్మకూరి కుమార్ యాదవ్, మహమ్మద్ సలీమ్, పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించిన పోలీసులకు ఎస్పీ అభినందన



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పోలీస్ క్రీడల్లో రాణించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులకు ఎస్పి శ్రీ కిరణ్ ఖరే ఐపిఎస్ అభినందనకరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో భూపాలపల్లి జిల్లా పోలీసులు సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఆర్ పోలీసు కానిస్టేబుళ్లు శశిధర్, రమీజ్ హుస్సేన్ బాస్కెట్ బాల్ ఈవెంట్లో క్యాన్య పతకం పతకాన్ని గెలుచుకోగా, ఆదివారం ఎస్పి కిరణ్ ఖరే విజేతలను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పుట్ట మధు

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్



లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారేపల్లికి చెందిన బెల్లంకొండ సరోజన రామన్న పుత్రుడు విష్ణు కృష్ణవేణి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆశీర్వదింపజేశారు. నూతన వధూవరులకు ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రామిల్ల కిరణ్తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

మల్హార్ రావు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 202425 విద్యా సంవత్సరం పదవ తరగతిలో 100 ఉత్తీర్ణతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర్ల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ రూపొందించిన ప్రణాళికకు అనుగుణంగా పదవ తరగతిలో నిర్ణీత సమయానికి సిలబస్ పూర్తి చేయడం జరిగిందని ప్రస్తుతం రివ్యూ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదే విధంగా విద్యార్థినీ విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అల్పాహారం అందిస్తూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

## సంక్షేమ పథకాలు అందరికీ ఇవ్వాలి

గుండాల, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను



ప్రతి పేదవాడికి అందేలా చూడాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొమ్మెర రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందరికీ అందేలా చూడాలని కేవలం ఉపాధి హామీ కూలీలకు వర్తింపజేయడం సరికాదన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఈ పథకాన్ని వర్తింపజేయాలని పేర్కొన్నారు. భూములు లేని వారికి, కూలీలకు, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాన్ని వర్తింపచేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు.... అండర్19 మహిళల క్రికెట్ ప్రపంచకప్ సాధించిన భారత్ కు శుభాకాంక్షలు... మలేషియా వేదికగా గత కొద్ది రోజులుగా జరిగిన అండర్19 మహిళల క్రికెట్ ప్రపంచ కప్ టోర్నమెంట్ లో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో సౌతాఫ్రికా జట్టు పై గెలిచి క్రికెట్ ప్రపంచ కప్ సాధించిన భారత జట్టుకు బి ఎస్ పి జిల్లా నాయకులు బొమ్మెర రాంబాబు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు ఎందులోనూ తక్కువ కాదని మరోమారు రుజువు చేసిన మహిళా జట్టు సభ్యులకు వందనాలు అందులోనూ మరీ ముఖ్యంగా తెలుగు అమ్మాయి తెలంగాణ ఆడబిడ్డ గొంగడి త్రిష దేశం తరపున ఆడటమే మాకు చాలా సంతోషం అలాంటిది కప్ సాధించడంలో ఆల్ రౌండర్ ప్రతిభ కనపరిచి ప్రధాన పాత్ర పోషించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రోత్సహించిన త్రిష తల్లిదండ్రులను అభినందించారు.

## తెలంగాణకు బడ్జెట్ లో వెన్నుపోటు

గుండాల, ప్రభాతవార్త:

కేంద్రంలో మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ను పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం చేస్తుందని గుండాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దార అశోక్ అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం అధిక మొత్తంలో కేంద్రానికి పనులు చెల్లిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు 9 మంది ఎంపీలను గెలిపించినప్పటికీ తెలంగాణ ప్రజల పట్ల ఇటు ఎంపీలకు, మోడీకి చిత్తశుద్ధి లేదని అన్నారు. బడ్జెట్ కేటాయింపులు తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం పట్ల ఎంపీలు మౌనంగా ఉండటం శోచనీయం అన్నారు. దేశ జిడిపిలో 4.9 తెలంగాణ నుంచి వస్తుందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నిధులు కేటాయించినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో మంత్రుల సహకారంతో రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అగ్రస్థానంలో నిలుపుతారని తెలిపారు. మోడీ ప్రభుత్వ వైఖరి పై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని భవిష్యత్తులో సరైన గుణపాఠం చెబుతారని తెలిపారు.

## చల్లంగా చూడమ్మ తల్లి



ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:

ఇల్లందు పట్టణంలోని జిసిసి కార్యాలయం ఆవరణలో ప్రతిష్టించిన మైసమ్మ తల్లికి ఆదివారం బోనాలను సమర్పించారు. జిసిసి కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ బోనాల వేడుకల్లో హమాలి కుటుంబాలు సంస్కృతి సాంప్రదాయాలతో బోనాలను ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా జిసిసి మేనేజర్ నరసింహారావు, సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు. డప్పు వాయిద్యాలతో బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని విధుల్లో



ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అమ్మ ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నేడు కాంగ్రెస్ పార్టీ ధర్నా

ఇల్లందు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ నేడు జరిగే ధర్నా, నిరసన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపునిచ్చారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని కాలనీ వద్ద ధర్నా నిర్వహించిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలుపుతామన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపుల్లో ఒక పైసా కూడా ఇవ్వకపోవడం దారుణం అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలో అంతర్భాగం అన్న విషయాన్ని మర్చిపోయిన ప్రధాని మోడీ తీవ్ర రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. కేవలం ఎన్నికల జరగనున్న రాష్ట్రాలకే అధిక నిధులు కేటాయించి మిగతా రాష్ట్రాలను విస్మరించడం శోచనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ జరిగే ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు

## నష్టపరిహారం అందించాలి



టేకులపల్లి ,ప్రభాతవార్త:

మండలంలోని చంద్రు తండా, రాజుతండా గ్రామానికి చెందిన రైతులు మొక్కజొన్న రైతులు ఓ కంపెనీ ఇచ్చిన సీడ్ మొక్కజొన్న పంట వేసి మొలకెత్తక నష్టపోయామని ఆదివారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ను రైతులు ఆశ్రయించారు. రైతుల వివరాల ప్రకారం... లక్కినేని సురేందర్ రావు అనే వ్యక్తి దగ్గర రాజు తండా, చంద్రు తండా గ్రామానికి చెందిన భూక్య రాజా ద్వారా గ్రామానికి చెందిన కొంతమంది రైతులు మొక్కజొన్న పంట వేసుకోవాలని సూచించడంతో తాము మొక్కజొన్న పంటను వేశామని తెలిపారు. దీంతో మొక్కజొన్న కంపెనీ డీలర్ ఫీల్డ్ కి వచ్చి మీరు మొక్కజొన్న ఆడ మగ అనే మొక్కజొన్న పంటను మిట్ట భూములలో మాత్రమే వేయాలని పొలంలో వేస్తే అవి మొలకెత్తవని మొలకెత్తిన అవి దిగుబడి రావని తెలపడంతో వాటిని రైతులు దున్నివేయటం జరిగిందని రైతులు తెలిపారు. రైతులు మొక్కజొన్న పంట వేసిన నష్టపోయామని తెలిసి తమకు ఈ మొక్కజొన్న గింజలను ఇచ్చిన సదరు వ్యక్తిని ఆశ్రయించడంతో గ్రామ సమీపంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ కూర్చోవడం జరిగిందని, ఆ పంచాయతీలో రైతులు తమకు ఎకరానికి 20వేల రూపాయల నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు. హనుమకొండకు చెందిన ఓ కంపెనీ డీలర్ రాజారెడ్డి వివరణ కోరగా.... టేకులపల్లి మండలంలోని 250 ఎకరాలకు విత్తనాలు ఇచ్చామని, వారికి గడ్డి మందు, ఎకరానికి 10వేల పెట్టుబడి సాయం అందించామని తెలిపారు. ముందుగానే మేము చెప్పిన భూమిలోనే పంట వేయాలని తెలిపామన్నారు. కానీ రైతులు పంట పొలాల వేయడంతో మొక్కజొన్న మొలకెత్తలేదు అన్నారు.గడ్డి మందు, పురుగుమందు పిచికారి కోసం మేము రైతులకు ఇస్తామని అందులో భాగంగానే రైతులకు విత్తనాలు ఇచ్చే ముందు రైతులు మొక్కజొన్న ఆడ మగ పంటలను మెట్ట భూములను మాత్రమే వేయాలని పొలంలో వేయకూడదని రైతులకు సూచించడం కూడా జరిగిందని తెలిపారు. ముందుగానే రైతులకి అవగాహన కల్పించినట్లు డీలర్ రాజారెడ్డి తెలిపారు.టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్ వివరాల ప్రకారం.. రైతులను మోసం చేసే వ్యక్తులు ఎంతటి వారైనా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, రైతులు కూడా వ్యవసాయ శాఖ అనుమతులు తీసుకునే విత్తనాలు నాటుకోవాలని అన్నారు.

## పినపాకలో ఉచిత వైద్యశిబిరం



*తల్లాడ, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలో మెట్రో హాస్పటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఉచితంగా బీపీ, షుగర్, ఈసిజి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ పరికల రాము గౌడ్ ఎంఎస్ లాప్రోస్కోపిక్ జనరల్ సర్జన్, డాక్టర్ జంగం సాయి కిరణ్, ఎండి. ఫిజీషియన్‌లు హాజరైన వారికి రక్తపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎక్కిరాల ప్రభాకర్, ఎంఆర్‌పిఎస్ తల్లాడ మండల ప్రెసిడెంట్ ఎక్కిరాల నాగేశ్వరరావు, శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, దంతెనపల్లి కృష్ణార్జున తదితరులు పాల్గొన్నారు.

## భట్టిని కలిసిన మండల నాయకులు



*తల్లాడ, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్కను తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కటికి కిరణ్ కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం వచ్చిన భట్టిని కలిసి భట్టి సోదరుడు డాక్టర్ వెంకటేశ్వర్లు వర్ధంతి సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : బిజెపి నేత మనోహర్‌రెడ్డి



*చౌటుప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. లింగోజిగూడెంలోని చీకోటి విజయలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన బూత్ కమిటీల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలోని మోడీ సర్కార్ చేపట్టిన సంక్షేమ పథకాలపై బూత్ స్థాయిలో విస్తృత ప్రచారం చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ఈ సందర్భంగా ఇటీవల నూనతంగా ఎన్నికైన బిజెపి మండల, పట్టణ కమిటీల ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దూడల భిక్షం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, రామయనగోని శంకరయ్య, బందారపు లింగస్వామి, పాలకుర్ల జంగయ్య, గడ్డం నర్సింహా, మునగాల తిరుపతిరెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, ముత్యాల భూపాల్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, రిక్కల సుధాకర్‌రెడ్డి, చినుకని మల్లేశం, గోశిక నీరజ, తడక సురేఖ, జి.జయశ్రీ, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, మండల అధ్యక్షులు అశోక్, వనం ధనుంజయ్య, కట్టా కృష్ణ, దిండు భాస్కర్, పబ్బు వంశీ, కడవేరు పాండు, కడారి లైయ్య, గట్టు మొగులయ్య, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, గీతం, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, రాదారపు సత్తయ్య, లగ్గోని పాండు, అమృతం దశరథ తదితరులున్నారు.

## సండ్రను విమర్శిస్తే చూస్తూ ఊరుకోం



*కల్లూరు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు, ఎఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, మాజీ జట్పిటిసి మేకల కృష్ణ, కాటంనేని వెంకటేశ్వరరావు, మాజీ జట్పిటిసి మేకల కృష్ణ, మండల కోఆప్షన్ షేక్ కమ్లి, సర్పంచ్ రాయి సత్యనారాయణ, నందిగాం ప్రసాద్‌లు అన్నారు. సండ్ర సత్తుపల్లిలో జరిగిన ఒక సభలో డి ట్యాక్స్ మీద మాట్లాడారని దానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తనకు తాను అన్వయించుకుని ఏదో ఇబ్బంది కలిగిందని రాద్దాంతం చేయడం తగదని అన్నారు. మాజీ సండ్రను విమర్శించే నైతిక హక్కు, అర్హత మీకు లేదని, ఎవరెంటో ప్రజలు ఇప్పటికే గుర్తించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, మాజీ సొసైటి చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వరరావు, కొరకొప్పు ప్రసాద్, ఎస్సీ సెల్ నాయకులు బొక్కా వెంకటేశ్వర్లు, ఉబ్బన వెంకట రత్నం, మైనార్టి సెల్ మండల అధ్యక్షులు సయ్యద్ రవుఫ్, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్తుపల్లి అభివృద్ధి పనులకు రూ 39 కోట్లు మంజూరు



*సత్తుపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు మండలాల్లో అభివృద్ధి పనులకు కాను పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క రూ 39 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా అడిగిన వెంటనే 39 కోట్ల రూపాయల రోడ్స్ మంజూరు చేసిన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క కి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ధన్యవాదాలు తెలియజేసారు. ఎం ఆర్ ఆర్ ( గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలకు గాను )నిధుల కింద 15 కోట్ల రూపాయలు మరియు ఎస్సీ , ఎస్టి, సబ్ ప్లాన్ నిధుల కింద 24 కోట్ల రూపాయల రోడ్లు మంజూరు చేశారు . ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సహకరిస్తున్న మంత్రి వర్యులు సీతక్క కి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో సంస్థాన్‌నారాయణపురం మండలాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షలతో మల్లారెడ్డిగూడెంలో ఆదివారం సిసి రోడ్ల నిర్మాణ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజా పాలనలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం కోసం నిరంతరం పాటుపడుతుం దన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కరంటోతు శ్రీనివాస్, డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ, నోముల మాధవరెడ్డి, ఏపూరి సతీష్, పానుగోతు బాలు నాయక్, జినుకల మారయ్య, నర్రి ఐలయ్య, కర్తల సాయిలు, వీరమల్ల స్మాఇ, చలమల్ల నర్సింహారెడ్డి, ఐతరాజు రాములు, మార్కండేయులు, లింగస్వామి, మహేస్, నాగరాజు, అంజిరెడ్డి, మీనయ్య, లింగస్వామి, శ్రావణ్, రమేష్, సముతల, పంతంగి లింగస్వామి, నరేస్, గోపాల్, కృష్ణ తదితరులున్నారు.





## ప్రమాదానికి దారి ...

*దమ్మపేట, ఏజెన్సీ,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*



:మండల పరిధిలోని మల్కారందమ్మపేట రోడ్డు గత సంవత్సరం కురిసిన భారీ వర్షానికి రోడ్డుకు ఒకవైపు సైడ్ బరంమ్స్ పూర్తిగా కోతకు గురైంది. సైడ్ బరమ్స్ కోతకు గురికావడంతో వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు.మండల కేంద్రానికి ప్రధాన రహదారి కావడంతో నిత్యం వాహనదారులు తిరుగుతుంటారు. కోతకు గురైన సైడ్ బరమ్స్ మరమ్మతులు సంబంధిత శాఖ అధికారులు చేపట్టకపోవడంతో ఈ రహదారిపై ప్రయాణం భయానకంగా మారిందని ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడం, గాయాలు పాలవడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. సంవత్సరకాలం గడుస్తున్న సంబంధిత శాఖ అధికారులు మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టేలా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధికారులను ఆదేశించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## దశదిన కర్మలో పాల్గొన్న మంత్రి తుమ్మల



*దమ్మపేట,ఏజెన్సీ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :*

తన స్వగ్రామమైన గండుగులపల్లి లో కుకలకుంట సుధారాణి దశదినకర్మలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు అందని ద్రాక్షలా కేంద్ర బడ్జెట్

*దమ్మపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎంతో కష్టపడి కష్టం చేస్తున్న శ్రమజీవులు, ఉపాధిహామీ కూలీలకు అందని ద్రాక్ష పండులా మారిందని ఎఐపికెఎంఎస్ జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము పేర్కొన్నారు. ఆదివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం నరేంద్రమోడి, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చేసి వ్యవసాయ కూలీలకు అన్యాయం చేసిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన కూడా మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించక పోవడం చూస్తుంటే కేంద్రం ఈ పథకాన్ని కేంద్రం ఎత్తివేయడానికి కుటిల ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. అందుకే వ్యవసాయ కూలీలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదన్నారు. కరోనా సమయంలో ఎంతో మంది వ్యవసాయ కార్మికులు మరణించిన వారికి సరైన వైద్యం కాని, ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం కాని చేయని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ కార్మికులను చిన్నచూపు చూస్తుదని అన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ కూలీలకు కేంద్రంలో న్యాయం జరిగే బడ్జెట్ ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# నిరుపేద వర్గాలకు వ్యతిరేకం కార్పొరేట్ వర్గాలకు అనుకూలం సిపిఎం నేతలు

## కేంద్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేస్తూ నిరస న



కారేపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ పెట్టుబడిదారి వర్గాలకు అనుకూలంగా పేదలకు వ్యతిరేకంగా ఉందని సిపిఎం జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు మండల కార్యదర్శి నరేంద్రను అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు ద నిరసనగా సిపిఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేస్తూ ఆదివారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మండల కార్యదర్శి కే నరేంద్ర లు మాట్లాడుతూ పార్లమెంట్లో నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మోడీ ప్రభుత్వం ఇచ్చిన గణాంకాలను పరిశీలిస్తే అర్థమవుతుందన్నారు. ఇది ప్రజల పేదల బడ్జెట్ అని నరేంద్ర మోడీ బిజెపి నాయకత్వం అన్నప్పటికీ పచ్చి అబద్ధమని వారు విమర్శించారు. ఈ బడ్జెట్లో భీమారంగములో 100 విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ, కనీసం మద్దతు ధరకు నిధులు లేకపోవడం, విచారకరమన్నారు. కార్పొరేట్ అధిపతులు బ్యాంకుల దగ్గర తీసుకున్న మొండిబకాయలను రద్దుచేసి రైతుకు రుణమాఫీ ఇవ్వకపోవడం, వ్యవసాయం, ఉపాధి హామీ, విద్యా వైద్య రంగాలకు నిధులు పెంచకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. వీటితో పాటుగా ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల పాలిత రాష్ట్రాలకు ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలకు పక్షపాతం చూపించడం వంటివి ఇది రాజ్యాంగ విరుద్ధమని ఫెడరల్ వ్యవస్థను అవమానించటమేనని వారు విమర్శించారు. అంకెల గారితో మధ్యతరగతి వర్గాలకు మోసం చేయడమేనని ఈ మాయ చేసే బడ్జెట్ కు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని ప్రజా అనుకూల బడ్జెట్ సాధనకై తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలు అన్నిటినీ కూడగట్టి పోరాడాలని హితవు పలికారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ఈ బడ్జెట్కు నిరసనగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు పార్టీ మండల కమిటీ సభ్యులు ముండ్ల ఏకాంబరం, గుర్రం వెంకటేశ్వర్లు, యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్, కేసగాని ఉపేందర్, వల్లబోయిన కొండలరావు, పండగ కొండయ్య, సురభాగ ధనమ్మ, భూక్య లక్ష్మణ్, శాఖ కార్యదర్శులు దాసరి సైదులు, బానోతు కిషన్, అన్నారపు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పనులను పరిశీలించిన డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క





వైరా,ఫిబ్రవరి02,ప్రభాతవార్త:

వైరా మండల స్నానాల లక్ష్మీపురం గ్రామంంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధి పనులను ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మల్లు పరిశీలించారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలోని చారిత్రాత్మకమైన ఈ దేవాలయానికి వచ్చేటువంటి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించడానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా రూ.3.20కోట్లతో అభిషేక మండపం, కళ్యాణ మండపం, వేదిక, కాలేజీలు, టాయిలెట్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాలను కలియతిరుగుతూ ప్రతి కట్టడాన్ని నిశితంగా పరిశీలించారు. ఇప్పటివరకు జరిగిన పనులు గురించి ఆరా తీశారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం తన సోదరుడు డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి భట్టి విక్రమార్క, నందిని దంపతులు హాజరయ్యారు. వ్యవసాయ క్షేత్రం వద్ద మల్లు వెంకటేశ్వర్లు సమాధిని సందర్శించి పుష్పగుచ్ఛం సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యం, పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డిడ, పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బొర్రా రాజా, దొడ్డా పుల్లయ్య, పమ్మి అశోక్, పాలేటి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రాణికి నివాళులు అర్పించిన రాందాస్నాయక్



వైరా,ఫిబ్రవరి02,ప్రభాతవార్త:

వైరా మండల రిపోర్టర్ మేడా సంపత్ మాతృమూర్తి మేడా రాణి అనారోగ్య కారణంగా చికిత్స పొందుతూ మరణించారు. వారి దశదిన కార్యక్రమానికి శాసనసభ్యులు మాలోతు రాందాస్నాయక్ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, ఏదునూరి సీతారాములు, మాజీ మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా రిజర్వాయర్ ప్రాజెక్ట్ కమిటీ దాసరి దానియేలు, బోళ్ళ గంగారావు, పాలేటి నర్సింహారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, మట్టూరి వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, ఫనితి శ్రీను, చప్పిడి వెంకటేశ్వరరావు, పొట్టపల్లి శ్రీను, ఆది ఆనందరావు, షేక్ సైదా, మచ్చా వెంకటేశ్వరరావు(బుజ్జి), గుడిపుడి సురేష్, నాగనబోయిన కృష్ణ, యంగల నాగబాబు, ఫణితి సైదులు, మోరంపూడి మధు, ధూళిపాళ్ళ కిషోర్, శ్రీరామనేని తిరుపతిరావు, నర్వనేని అశోక్, ఉబ్బనపల్లి నాగరాజు, నర్వనేని గోపాలరావు, గద్దె మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నేనున్నాను కార్యకర్తలకు భరోసా ఇచ్చిన మదన్ లాల్



కారేపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

సింగరేణి మండలం లో ఆదివారం వైరా నియోజకవర్గ బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూసింగరేణి మండల ప్రజలు ఎవరు అధైర్య పడకండి.నేను ఉన్నాను ఎవరికి ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని భరోసా కల్పించారు. ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటా. ఓడిన గెలిచిన ప్రజలతోనే నా జీవితం ముడిపడి ఉందని తెలిపారు. పేరుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు తండ్రి లచ్చు ఇటీవల మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు.బస్వాపురం రామ్ సింగ్ కుటుంబంకొత్తూరు తండా గ్రామంలోపార్టీ నాయకులు ధరావత్ హతీరం ?ఇటీవల కరెంట్ షాక్ తో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు . అదేవిధంగా భాగ్యనగర్ తండా గ్రామాల్లో సింగరేణి మండలం మాజీ జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్ గా యాక్సిడెంట్ కావడంతో వా పరమర్శించారు .పోలంపల్లి గ్రామంలో బానోత్ పాపిలాల్ , దమ్మాల సత్యం కుటుంబాలను పరామర్శించారు ఇటీవల ఆరోగ్యాలతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్.పార్టీ నాయకులు తాత వెంకన్న.హనుమకొండ రమేష్.జడల వెంకటేశ్వర్లు.సింగరేణి మండలం తీళిళీ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్. డొంకెన రవీందర్. మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ్ర గౌసుద్దీన్. మాజీ సర్పంచ్లు సక్రం.ఇస్లావత్ సుజాత.బానోత్ రమేష్. భూక్యా చందు. గుగులోత్ జుంకీలాల్.మాజీ ఉప సర్పంచ్ మూతి కోటేశ్వరరావు. బోల్లి అప్పారావు. రామారావు. పొడుగు హరీష్. భూక్యా మధు. సోది పెద్ద బోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు

### నగదు రహిత వైద్యం అందించాలి



వైరా,ఫిబ్రవరి02,ప్రభాతవార్త:

ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ నుండి ఒక శాతం నగదును మినహాయించి దానికి కొంత ప్రభుత్వ నిధులు కేటాయించి జీవో నెంబర్.186 ననుసరించి రాష్ట్రస్థాయిలో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి రిటైర్డ్ ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించాలని విజ్ఞాపన పత్రం అందించారు. పెండింగ్లో ఉన్న నాలుగు డిఆర్లు వెంటనే విడుదల చేయాలని పిఆర్సి నివేదికను తెప్పించి వెంటనే అమలు చేయాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఎస్టివో కార్యాలయం ఖమ్మంలో ఉన్న రిటైర్డ్ ఉద్యోగులకు అందుబాటులో లేదని,ఖమ్మం ఎస్టివో కార్యాలయాన్ని ఖమ్మం టౌన్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనంలోకి మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను త్వరలోనే రాష్ట్రస్థాయిలో చర్చించి పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ చల్లా కృష్ణారావు, వైరా మండల కమిటీ అధ్యక్షులు పి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్యసూరి, కోశాధికారి పెంటయ్య, మండల కమిటీ సభ్యులు వాసుదాస్, సుబ్బయ్య,, వలీజాన్ పాల్గొన్నారు.

## కార్మిక కర్షక రైతు వ్యతిరేక బడ్జెట్ కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే బడ్జెట్ : సిపిఐ నేత దండు

*సత్తుపల్లి ఫిబ్రవరి 2 ప్రభాత వార్త*



పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఈ దేశంలో రైతులు కార్మికులు పేదలను విస్మరించి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే పద్ధతుల్లో బడ్జెట్ ప్రవేశపెట్టారని దీనివలన పేదలకు ఏమాత్రం లాభం లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ విమర్శించారు. ఆదివారం బడ్జెట్ పై దండుపత్రికల వారి తో మాట్లాడుతూ దేశంలో 60 శాతం పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ఈ బడ్జెట్ లో చేసింది శూన్యం అని అదేవిధంగా రైతు కూలీలకు ఈ బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపులు జరగలేదని కనీసం ఉపాధి హామీ కూలీలకు కూడా ఈ బడ్జెట్ లో రూపాయి కూడా పెంచలేదని ఆయన ఆరోపించారు. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్కు కంపెనీలకు అప్పగించే విధంగా ప్రభుత్వ రంగ సంస్థల ఆమ్మటానికి ఈ బడ్జెట్ లో మార్గం సుగమం చేసుకున్నారని ఆయన విమర్శించారు. బిజెపి ప్రధానమంత్రి తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి కేటాయింపులు లేకుండా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ బయ్యారం ఉక్కు ఉక్కు పై బడ్జెట్లోకేటాయింపుల్లో ఎలాంటి కేటాయింపులు జరగలేదని దండు విమర్శించారు. రాష్ట్రంలో బిజెపికి ఎనిమిది మంది ఎంపీలు ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా తెలంగాణ రాష్ట్రానికి రూపాయి కూడా తేలేకపోయారని వారి అసమర్థతకు బాధ్యత వహించి వారి వారి పదవులకు రాజీనామా చేయాలని దండు డిమాండ్ చేశారు. బిజెపి నాయకులు కేంద్ర మంత్రులు బడ్జెట్ పై వారి జబ్బులు వారే సర్చుకుంటూ దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉత్తర కుమార ప్రగల్బాల పలుకుతున్నారని ఆయన విమర్శించారు.

## మాజీ సర్పంచ్ మట్టూరి భద్రయ్య మృతి



*కల్లూరు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

కల్లూరు మండలం, లింగాల గ్రామానికి చెందిన ప్రముఖ సిపిఎం నేత, వైబిపల్లి, లింగాల గ్రామాల ఉమ్మడి పంచాయితీ, మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు మట్టూరు భద్రయ్య (80) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కల్లూరు మార్కెట్ కమిటి ఛైర్మన్ భాగం నీరజ తదితరులు భద్రయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చరవాణి ద్వారా తీవ్ర సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, మాజీ జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, మాజీ ఎంపిపి బీరవల్లి రఘు, మాజీ రై.స.స. మండల కన్వీనర్ సీనియర్ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు, మాజీ ఎఎంసి వైస్ ఛైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, సీనియర్ దేవరపల్లి భాస్కర్‌రావు, మాజీ సొసైటి ఛైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వరరావు, సొసైటీ ఛైర్మన్లు నర్వనేని అంజయ్య, చావా వెంకటేశ్వరరావు, మండల కోఆప్షన్ షేక్ కమ్లి, మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, సీనియర్ నాయకులు మేకల కృష్ణ, ఉబ్బన వెంకటరత్నం, కొరకొప్పు ప్రసాద్, అజ్మీర జమలయ్య, ఎఎంసి డైరెక్టర్ కట్టా ఆర్లప్ప, పాలడగు శంకర్‌రావు, బొల్లం వెంకటేశ్వర్లు, ఏనుగు సత్యంబాబు, మద్దినేని లోకేష్, జనార్ధన్, కాటేపల్లి కిరణ్, వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా ప్రతినిధులు సీహెచ్. కిరణ్, ఏనుగుల అంజి, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిస్ఫూర్తిలో ముగిసిన ముగిసిన మాక్ సెట్ 2025 పరీక్ష



*సత్తుపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం వారి ఆధ్వర్యంలో సత్తుపల్లి అశ్వారావుపేట, వైరా నియోజక వర్గాల్లోఅన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఎంపీసీ గ్రూప్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో మాక్ నితిశిదినిగి2025 పరీక్ష ఆదివారంతో విజయవంతంగా ముగిసిందని కళాశాల సెక్రటరీ కరెస్పాండంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు. సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య వారి సహకారంతో నేటి విద్యార్థినీ,విద్యార్థులకు టెక్నికల్ విద్యపై అవగాహన కల్పించాలనే పట్టుదలతో ఈ మాక్ నితిశిదినిగి2025 ప్రవేశ పరీక్షను ఆబ్జెక్టివ్ (బహూళైఛ్చిక)విధానంలో నిర్వహించటం జరిగింది. పరీక్ష విధానం గణితం80 బిట్స్, రసాయన శ్రాస్త్రం 40 బిట్స్, భౌతిక శాస్త్రం 40 బిట్స్, మొత్తం:160 బిట్స్ 160 మార్కులు, 180 నిమిషాలుగా పరీక్ష కోడ్ తంత్ర సాఫ్ట్వేర్ ను ఉయోగించటం జరిగిందనని కళాశాల మాక్ నితిశిదినిగి2025 ప్రవేశపరీక్ష కన్వీనర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి తెలిపారు. మొత్తం: 3 నియోజకవర్గం స్థాయిలో అన్ని మండలాల్లో ఉన్న ఇంటర్మీడియట్ కళాశాలలు గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం, గవర్నమెంట్ తెలుగు మీడియం, ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం, ప్రైవేట్ తెలుగు మీడియం కళాశాలల్లో విద్యార్థినీ,విద్యార్థులు 332 మంది హాజరు అయ్యారని తెలిపారు. ఈ పరీక్ష ఆదివారం ఉదయం గం:10:00 లకు కళాశాల కంప్యూటర్స్ ల్యాబ్ ల్లో ప్రారంభం అయి మధ్యాహ్నం 1:00 గంటకు ముగిసింది. ఈ ప్రవేశపరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలకు కోకన్వీనర్ గా వ్యవహరించిన ట్రిపుల్ ఈ విభాగాధిపతి కె. రామకృష్ణ ప్రసాద్ సెల్ నెంబర్: 9642621363 గారిని సంప్రదించగలరు. ప్రముఖ పారిశ్రామి కవేత్త, విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ శ్రీ బండి.పార్థసారథిరెడ్డి విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ శ్రీమతి బండి.అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ ఈ ప్రవేశపరీక్షకు హాజరు అయిన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ వాటా శూన్యం



*కల్లూరు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

కల్లూరు మండలం, కల్లూరు ప్రధాన రహదారి కూడలి నందు అంబేద్కర్ విగ్రహం వద్ద కల్లూరు మండల కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణకు జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను కేటాయించి, తెలంగాణ ప్రజలను అదుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ బాగం నీరజా ప్రభాకర్ చౌదరి, మండల కాంగ్రెస్ నాయకులు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్‌రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## ప్రజలకు మేలు చేయటమే మై హోం ఆశయం

*మేళ్లచెరువు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

ప్రాధమిక పాఠశాల ఆవరణలో ఆదివారం మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్‌వారు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రారంభసభలో మైహోం వైస్ ప్రెసిడెంట్ ఉత్తమ్‌సింగ్ మాట్లాడుతూ స్థానిక ప్రజలకు పలు విధాలుగా మేలు చేయటమే మైహోం ప్రధాన ఆశయమని అన్నారు. సుమారు 600 మం దికి ఉచిత వైద్యం, ఉచిత మందులను అందజేశారు. ఈ కార ్యక్రమాల్లో వైద్యులు ప్రశాంతి, మహర్షి, ఉదయ్, మై హోం అధికారులు డాక్టర్ నాగేశ్వరరావు, సాయికిరణ్, అప్పలరాజు, నరేష్,శ్రీనివాస్‌తోపాటుగ్రామపెద్దలు,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.





సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## సండ్రను విమర్శించే ముందు నిజానిజాలు తెలుసుకోండి



*పెనుబల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను విమర్శించే ముందు నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం పెనుబల్లి మండల పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్‌బాబు నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సండ్ర వెంకట వీరయ్యను విమర్శించే అర్హత ఏ ఒక్కరికి లేదని, అందులోనూ కాంగ్రెస్ పార్టీ వారికి అసలులేదని అన్నారు సత్తుపల్లి పట్టణంలో ఈ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని, ఇదే విషయాన్ని సత్తుపల్లి పట్టణ ప్రజలు అనుకునే విషయాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మున్సిపల్ పాలకవర్గం వీడ్కోల సభలో మాట్లాడారని అన్నారు. 15 సంవత్సరాలు సత్తుపల్లి ఎమ్మెల్యేగా చేసిన పనులు ప్రజలకు తెలుసునని, స్వర్గీయ జలగం వెంగళరావు తరువాత మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అభివృద్ధి పరిచారని అన్నారు. ప్రస్తుతం అధికార పార్టీలో ఉన్నా కాంగ్రెస్ నాయకులకు సండ్ర గురించి తెలుసునని అన్నారు. సండ్రను విమర్శించడం అవివేకం అని అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్‌బాబు, మందడపు అశోక్‌కుమార్, కొప్పుల గోవిందరావు, టివి. రామారావు, గౌస్‌పాషా, పొట్లపల్లి ప్రసాద్, వంగా గిరిజ, కోమటి ప్రసాద్, దొడ్డపనేని రవి, వెలివల పుల్లయ్య, ఏటుకూరి చిన్నబాబు, ఏటుకూరి వెంకట అప్పారావు, వేముల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి7.99 లక్షలు చెక్కు అందించిన సిపి



*సత్తుపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవా ర్త*

సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యం తో మరణించిన కానిస్టేబుల్ పి.వెంకటకృష్ణ కుటుంబ సభ్యులకు రూ. 7,99,790/ భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు ను శనివారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంట మనీ పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు అన్నారు .

# రూ.2.65 కోట్లతో భక్తరామదాసు ధ్యాన మందిరం అభివృద్ధి

-భావితరాలకు గుర్తుండే విధంగా రామదాసు మందిరం అభివృద్ధి

-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి





*నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):* భక్తరామదాసు ధ్యాన మందిరం అభివృద్ధి కోసం అవసరమైన రూ.2.65కోట్లు నిధులను రాష్ట్ర ప్రభుత్వం తరుపున త్వరలో మంజూర్ చేయిస్తానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. మన ప్రాంతంలో భక్తరామదాసు జన్మించడం మన అదృష్టమని ఆయన చెప్పారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత, వరమ భక్తాగ్రేసరుడు, ప్రముఖ వాగ్గేయకారుడు భక్తరామదాసు (కంచర్ల గోపన్న) జన్మస్థలమైన నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, భద్రాద్రి సీతారామచంద్రస్వామి దేవాలయం, జిల్లా కలక్టర్, జిల్లా పాలనా యంత్రాంగం, భక్తరామదాసు విద్వత్ కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న భక్తరామదాసు 392 జయంతి ఉత్సవాల రెండవ రోజైన ఆదివారం భక్తరామదాసు ధ్యాన మందరంను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ఈ సందర్బంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి భక్తరామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు, అర్చకులు సౌమిత్రి రమేష్ పూర్ణకుంభంతో ఎదురేగి ఘనంగా స్వాగతం పలికారు. భక్తరామదాసు ధ్యాన మందిరంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు చేసారు. అతర్వాత భక్తరామదాసు ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నేలకొండపల్లి గ్రామంలో పుట్టిన భక్తరామదాసు ఎన్నో కష్టాలు, అవమానాలు ఎదుర్కొని తాను నమ్మిన శ్రీరాముడి కోసం భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం కట్టించిన గొప్ప రామభక్తుడని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి, స్థానిక గ్రామ మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్. మాజీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, మాజీ ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, మైసా శంకర్, పెండ్యాల వాసుదేవరావు, దోసపాటి చంద్రశేఖర్, ఆరెకట్ల గురవయ్య, వజ్జ రమ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, గుండా బ్రహ్మం, మోర మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, కడియాల శ్రీనివాసరావు, వందనపు నాగేశ్వరరావు, జెర్రిపోతుల అంజనీ, కడియాల నరేష్ , భక్తరామదాసు విద్వత్ కళాపీఠం సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీప్రసాదు, మన్నె కోటేశ్వరరావు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ఘనంగా విగ్రహం, ధ్వజస్తంభం ప్రతిష్టాపన మహోత్సవం



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):* కోనాయిగూడెం గ్రామం లోని శ్రీచిట్టి ఆంజనేయస్వామి దేవాలయం నందు ఆదివారం నిర్వహించిన నూతన విగ్రహం, ధ్వజస్తంభం ప్రతిష్టా మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీఆంజనేయస్వామి విగ్రహం, ధ్వజస్తంభం ప్రతిష్టా మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అత్యంత భక్తి పారవశ్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో కోనాయిగూడెం, ఆరెగూడెం, ఆచార్లగూడెం, కొరట్లగూడెం గ్రామాలకు చెందిన భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. దేవాలయం అభివృద్ధి కోసం విరాళంను ఆయన నిర్వాహకులకు అందచేసారు. ఈ సందర్బంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోనాయిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ పెంటమళ్ళ పుల్లమ్మ, ఆలయ అర్చకులు ఇంగువ రామకృష్ణ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రముఖులు రేగూరి శ్రావణ్‌కుమార్, వడ్డె జగన్, తిగుళ్ళ భాస్కర్, కొమ్మినేని విజయబాబు, తోట సురేష్, సైదులు, చుంద్రు ఆనందరెడ్డి, కస్తాల నాగరాజు, బోయినపల్లి ఏడుకొండలు, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి గణేష్, బిందె ముత్తయ్య, బిందె సాయి, హనుమంతు, నాగేంద్రబాబునాయుడు, నవీన్, దేగాటి నాగే ంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదల్ని ముంచే బడ్జెట్..: సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్



*కూసుమంచి, ఫిబ్రవరి2 (ప్రభాతవార్త) :* పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదరికాన్ని కాదు పేదల్ని ముంచే బడ్జెట్ లా ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలోని యడవల్లి పద్మారెడ్డి భవనంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బడ్జెట్ గా, పేదలకు, మధ్యతరగతికి వ్యతిరేకంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసే విధంగా ఉందని వ్యవసాయరంగంపై రైతులపై, తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని, వికసిత భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు మినహాయించి అన్ని వర్గాలను విస్మరించిందని స్పష్టం చేశారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచే గ్రామీణ ఉపాధి హామీ పనికి గత ఏడాది కేటాయించిన రూ.86 కోట్లను మాత్రమే మళ్లీ ఈ బడ్జెట్లో చూపించారని విమర్శించారు. ఆహార భద్రతలకు గత సంవత్సరం బడ్జెట్లో రూ.2.75 లక్షల కోట్లు కేటాయించగా, ఈ బడ్జెట్లో రూ.2.4 లక్షల కోట్లకు కుదించటం దుర్మార్గమైన చర్యగా ఆయన విమర్శించారు. యూరియా సబ్సిడీని గత బడ్జెట్లో కంటే కుదించిందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టానికి గత బడ్జెట్లో కేటాయించిన దానికంటే ఈ సంవత్సరం ఇంకా కుదించిందని, ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ కేటాయింపుల్లో, సంక్షేమ విద్యార్థుల స్కాలర్షిపులు, రియింబర్స్ మెంట్, సామాజిక పింఛన్లు, అంగన్వాడి కేంద్రాలకు, నిధులు కేటాయింపులు వంటి వాటి ఊసే లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ ప్రతులు దహనం.. మండల కమిటీ సమావేశానంతరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను నిరసిస్తూ మండల కేంద్రంలో సూర్యాపేట ఖమ్మం రహదారిపై కేంద్ర బడ్జెట్ ప్రతులను(కాఫీలు) దహనంచేశారు. యడవల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూర రాజశేఖర్, డివిజన్ కమిటీ సభ్యులు మల్లెల సన్మంతరావు, బిక్కసాని గంగాధర్, శీలం గురుమూర్తి, మండల కమిటీ సభ్యులు, రాధాకృష్ణ, కర్ణబాబు, గన్యనాయక్, వీరారెడ్డి, వెంగళరావు, నరసింహా, వెంకటయ్య, ఎస్కె. బాబు, జవ్వాజి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):*



ప్రతి ఒక్కరు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి వెల్లడించారు. కోనాయిగూడెం గ్రామం లోని దేవాలయం నందు ఆగ్రామంకు చెందిన తిగుళ్ళ నర్సయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు నిర్మించిన నూతన గదిని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిగుళ్ళ నర్సయ్య కుమారుడ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు తిగుళ్ళ భాస్కర్, కుటుంబ సభ్యులు, కోనాయిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ పెంటమళ్ళ పుల్లమ్మ, గ్రామ పెద్దలు పాకనాటి కన్నారెడ్డి, చుంద్రు ఆనందరెడ్డి, తోట సురేష్, బిందె ముత్తయ్య, దేవరపల్లి సైదిరెడ్డి, తోట చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భీమిరెడ్డి జన్మదిన వేడుకలు



*కూసుమంచి, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త) :* కూసుమంచి మండల కేంద్రంలోని పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆ క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి (శీనన్న) జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీనివాస్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి స్వీట్ తినిపించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తనకు పుట్టిన రోజు వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతో పార్టీ బలోపేతం కోసం మనమంతా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్, మొహమ్మద్ హాఫీజుద్దీన్, బజ్జూరి వెంకట్ రెడ్డి, పెండ్ర అంజయ్య, కంచర్ల జీవన్ రెడ్డి, చాట్ల పరుశురాం, కొండా శ్రీనివాస్ రావు, బానోతు రవికుమార్, బెజవాడ శ్రీకాంత్, జర్పుల సురేష్, చాట్ల సత్యనారాయణ, మునగంటి రాములు, వీరారెడ్డి, సైదా నాయక్, పవన్ రెడ్డి, హలావత్ చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):* ఇటీవల బుద్దారం గ్రామంకు చెందిన మండల బిఆర్ఎస్ నాయకుడు సామినేని వాసు పితృవియోగంకు గురైనారు. ఈ సమాచారం తెలుసుకున్న పాలేరు మాజీ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందర్‌రెడ్డి ఆదివారం మృతుడు వెంకయ్య కుటుంబాన్ని పరామర్శించారు. తొలుత మృతుడు సామినేని వెంకయ్య చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబానికి ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ నాయకులు, మండల పరిషత్ కోఆప్షన్ మాజీ సభ్యుడు ఎండి వాజిద్, బుద్దారం గ్రామ మాజీ సర్పంచ్ సామినేని శిరీష, గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కొంగుబంగారం శ్రీముత్యాలమ్మ తల్లి

**-నేటి నుంచి దుమ్ముగూడెం గ్రామంలో శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర ప్రారంభం**

**-జాతరను ప్రారంభించనున్న స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

**-9 రోజుల పాటు జరిగే జాతరకు భారీగా దుమ్ముగూడెం తరలి రానున్న భక్తజనం**

**-అమ్మవారి జాతరకు ఏర్పాట్లు పూర్తి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





అమ్మవారిపై భక్తులకు ప్రగాఢ నమ్మకం, కోరిన కోరికలు తీర్చే తల్లిగా భక్తుల కొంగుబంగారంగా దుమ్ముగూడెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర సోమవారం నుంచి ప్రారంభం అవుతుంది. అమ్మవారి జాతరను భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు లాంఛనంగా ప్రారంభించనుననఆరు. ప్రతి రెండేళ్ళకు ఒకసారి వచ్చే అమ్మవారి జాతరకు 9 రోజుల పాటు ఎంతో వైభవంగా భక్తుల సహకారంతో ఆలయ కమిటీ నిర్వహించనుంది. ప్రతి రోజు అమ్మవారికి నూతన పట్టువస్త్రాలతో పూలమాలలతో డప్పువాయిద్యాలు, మేళతాళాలు, మంగళహారతుల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర కొరకు దేవాలయంతో పాటు దేవాలయ పరిసర ప్రాంతాలు సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. ఆలయానికి నూతన రంగులను అద్ది భారీ లైటింగ్ సెట్లతో చలువ పందిళ్ళను నిర్మించి విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా ఉండేలా ముస్తాబుచేశారు. అలాగే జాతరకు ఉభయ రాష్ట్రాల భక్తులే కాకుండా సరిహద్దున ఉన్న ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, ఒడిస్సా, కర్ణాటక, తమిళనాడు, తదితర రాష్ట్రాల నుంచి అమ్మవారి భక్తులు భారీగా దుమ్ముగూడెం తరలి రానున్నారు.

**-అమ్మవారి దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు :** అమ్మవారి 23వ జాతరకు భారీగా భక్తులు దుమ్ముగూడెం శ్రీముత్యాలమ్మ దేవాలయానికి తరలి రానున్న తరుణంలో ఆలయ కమిటీ భక్తులకు అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వీలుగా ప్రత్యేక క్యూలైన్‌లను నిర్మించి దర్శనం త్వరిత గతిన జరిగేలా ఏర్పాట్లు చేశారు. అలాగే దేవాలయం వద్ద త్రాగునీరు సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించారు.

**-9 రోజుల పాటు నిత్యాన్నదానం :** జాతర 9 రోజులు ఆలయ ప్రాంగణంలో జరిగే నిత్యాన్నదానం హైలెట్‌గా నిలుస్తుంది. ఎంతమంది భక్తులు దేవాలయానికి, అమ్మవారి దర్శనానికి తరలి వచ్చిన వారందరికి భక్తులు ఇచ్చిన విరాళాలతో అన్నదాన సౌకర్యాన్ని ఆలయ కమిటీ కల్పించింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దేవాలయ పరిసర ప్రాంతాల్లో అన్నదానం నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు.

**-అమ్మవారి గరగల ఊరేగింపుకు తరలి రానున్న భక్తులు :** జాతర జరిగే 9 రోజుల్లో మూడు పర్యాయాలు అమ్మవారి ప్రతి రూపాలైన గరగలను మగవారు ఆడవేషం వేసుకుని అమ్మవారి గరగలను తలపై పెట్టుకుని మేళతాళాలు, డప్పువాయిద్యాలు, విచిత్ర వేషధారణలు, బాణసంచాల నడుమ దేవాలయం నుంచి గ్రామాల్లోని పురవీధుల్లోకి ఊరేగింపుగా వెళ్ళడం



జరుగుతుంది. జాతరలో 3,6,9, రోజుల్లో ఈ ఊరేగింపును నిర్వహిస్తుంటారు. ఈ ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు దుమ్ముగూడెం గ్రామం వచ్చి గరగల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహిస్తుంటారు.

**-గ్రామంలో తిరగనున్న జోగిబుట్టలు, కూటిఘటాలు :** అమ్మవారి జాతర సమయంలో ప్రతి రోజు అమ్మవారి దేవాలయం నుంచి గ్రామంలోకి ప్రతి జోగిబుట్టలు, కూటిఘటాలు, డప్పు వాయిద్యాల నడుమ తిరుగుతూ ప్రతి ఇంటిలో తాము వండిన అన్నాన్ని మొదటి ముద్దగా అమ్మవారి కూటిఘటాలకు జోగిబుట్టల్లోని బియ్యాన్ని వేసి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సంప్రదాయాన్ని పాటిస్తూ గ్రామంలో జోగిబుట్టలు, కూటిఘటాలు జాతర సమయంలో తిరగనున్నాయి.

**-ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు :** జాతర సమయంలో ప్రతి రోజు రాత్రి 8 గంటల నుంచి ఉభయ రాష్ట్రాల్లో పేరు గాంచిన కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. ఆలయం ముందు ఉన్న శ్రీముత్యాలమ్మ కళావేదికపై ఈ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రసిద్ధి గాంచిన కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతుండడంతో వాటిని తిలకించేందుకు కూడా వేలాది మంది కళాకారులు, భక్తులు దుమ్ముగూడెం గ్రామానికి తరలి వస్తుంటారు. వారందరూ సాంస్కృతిక కార్యక్రమాన్ని వీక్షించేందుకు వీలుగా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.

**-చివరి ఊరేగింపు హైలెట్స్ :** శ్రీఅమ్మవారి జాతర జరిగే 9 రోజుల్లో 9వ రోజు జరిగే చివరి ఊరేగింపు జాతరకు హైలెట్స్‌గా నిలుస్తాయి. చివరి ఊరేగింపును తిలకించేందుకు భారీ స్థాయిలో భక్తులు తరలి రానున్నారు. అమ్మవారి గరగల ఊరేగింపులో విచిత్ర వేషధారణల్లో కాళికామాత సెట్ నృత్యాలు, విచిత్రబొమ్మలు, కొమ్ము డ్యాన్స్‌లు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో భారీ బాణాసంచాల నడుమ ఊరేగింపు జరగనుంది. చివరి రోజు వేలాదిమంది భక్తులు ముత్యాలమ్మ వారిని దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకుంటారు. భక్తులకు ఎటువంటి సౌకర్యం కలగకుండా ఆలయ కమిటీతో పాటు గ్రామపంచాయతీ, మండల రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అధికారులు, విద్యుత్ అధికారులు,



ఫైర్ శాఖ సిబ్బంది, ఆర్టీసీ ప్రత్యేక చర్యలు చేపట్టనున్నాయి. అమ్మవారి 23వ జాతరకు దుమ్ముగూడెం ముస్తాబైంది. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలి రావాలని జాతరను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## భద్రాద్రి రాములోరి నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం లో ఆదివారం నిత్యాన్న దానానికి విరాళం అందించారు. విశాఖ పట్నం వాస్తవ్యులు శ్రీ పోరం రామారావు పట్నాయక్, సరోజినీ దంపతులు స్వామివారి అన్నదాన నిమిత్తం రెండు లక్షలు విరాళంగా ఈవో రమాదేవికి అందించారు. వీరికి వేద పండితులు వేదాశీర్వచనము నిర్వహించి మూలవిరాట్ లను దర్శింపజేసి గోత్రనామాలతో అర్చన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైదిక సిబ్బంది శేష వస్త్రాలతో వీరిని సత్కరించి ప్రసాదాలను అందజేశారు. ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇన్ఫార్మర్ నెపంతో గిరిజనుడి హత్య

**చర్ల ,ఫిబ్రవరి 2 , ప్రభాతవార్త :** మహారాష్ట్ర చత్తీస్‌గఢ్ సరిహద్దు గడ్చిరోలి జిల్లాలోని భామ్రగఢ్ తహసీల్ పరిధిలోని కియర్ గ్రామానికి చెందిన సుఖరామ్ ఆదివారం తెల్లవారి పోలీస్ ఇన్ఫార్మర్ నెపంతో హత్యచేసారు.హత్య సంఘటన ప్రదేశంలో కరపత్రాన్ని విడుదల చేసారు.పెన్గొండ తదితర ప్రాంతాలలో పోలీసు శిబిరాల ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తున్నాడని ఆరోపించారు.ఐఈడీ ని నిర్వీర్యం చేసిన బిడిఎఫ్ బలగాలుచత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని ఊసురు ఆవుపల్లి ప్రధాన రహదారిలో ధన్ మండి సమీపంలో మావోయిస్టులు అమర్చిన సుమారు 25 కిలోల శక్తివంతమైన ఐఈడిని సిఆర్ ఊసురు పోలీసులు 196 బిడిఎఫ్ బలగాలు గుర్తించి నిర్వీర్యం చేయడంతో పెను ప్రమాదం తప్పింది.

# త్వరలో న్యాయవాద రక్షణ చట్టం

**అతి త్వరలోనే నూతన లీగల్ సెల్ కమిటీ నియామకం**

**కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

త్వరలో న్యాయవాదుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామని ప్రదేశ్ కాంగ్రెస్ లీగల్ సెల్ , చైర్మన్ అన్నారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాద సమస్యలే ప్రధాన ఎజెండాగా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కృషి చేస్తుందని , ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న న్యాయవాదుల చిరకాల ఆకాంక్ష న్యాయవాద రక్షణ చట్టం త్వరలో ఆమోదం పొందుతుందని పేర్కొన్నారు,. ప్రభుత్వం ద్వారా నియామకం కానున్న అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, వివిధ పోస్టులను స్థానిక మంత్రుల సహకారంతో త్వరలోనే భర్తీ చేస్తామని, న్యాయవాదులకు



ప్రస్తుతం ఉన్న హెల్త్ ఇన్సూరెన్స్ రెండు లక్షల నుండి 5 లక్షల వరకు పెంచేందుకు కృషి చేస్తానని , అన్నారు .ప్రస్తుతం తెలంగాణ బార్ కౌన్సిల్ ఇస్తున్న డెత్ బెన్ఫిట్ నాలుగు లక్షల నుండి 10 లక్షలకు పెంచేందుకు కృషి చేస్తామని, 41 సి ఆర్ పి సి సవరణలు తీసుకువచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని, అర్హులైన న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని, యువ న్యాయవాదులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు.గత ఆరు నెలల క్రితమే ఖమ్మం జిల్లాలో ఉన్న కాంగ్రెస్ లీగల్ సెల్ కమిటీ రద్దయిందని, త్వరలోనే భారీ ఎత్తున న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేసి కొత్త కమిటీని ప్రకటిస్తా మన్నారు. న్యాయవాద సమస్యలే ప్రధాన ఎజెండాగా పరిష్కరిం చేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందు వరుస లో ఉంటుందన్నారు. ఈ పాత్రికేయ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్ధన్, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, రావూరి నరసింహారావు , సీనియర్ న్యాయవాది బత్తుల బసవ పున్నయ్య, మాజీ బార్ అసోసియేషన్ సెక్రెటరీ మన్నెపల్లి బసవయ్య, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కండే వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ఇజ్జగాని శ్రీనివాసరావు, లైబ్రరీ కార్యదర్శి గోపి , సీనియర్ న్యాయవాది గోవిందరావు, ఆవుల అనురాధ, వెంకట్ నారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దోన్వాత్ వెంకీయ నాయక్, మోజెస్ క్రిస్టఫర్, పంబ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు